ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
శుక్రవారం 20-06-2025 పేజీలు : 13



## పాలకుర్తి నియోజకవర్గంలో రాయపర్తి మండలాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా చేస్తా

- ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు, ప్రతి పేదవానికి న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి యశస్విని రెడ్డి

మిగతా 3లో...

# కౌలు రైతులను ఆదుకోరూ..



వరంగల్, జూన్ 19 : కౌలు రైతులను ఆదుకునేందుకు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతుభరోసా పథకం ద్వారా పెట్టబడి సాయాన్ని అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వారి గురించి పట్టించుకోవడం లేదు. ఏడాదిన్నర గడిచినా కూడా వారి ఊసెత్తడం లేదు. గత ప్రభుత్వం వ్యవహరించి నట్లుగానే ప్రస్తుతం ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయమే జీవనాధా రంగా జీవించే కొందరు రైతులు తమకున్న భూమితోపాటు మరికొందరి పట్టాదారుల భూములను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తుంటారు. ఎలాంటి భూములు లేని కొందరు రైతులు కూడా భూములను కౌలుకు తీసుకుని పంటలు సాగు చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించి చెమటోడ్చి పంటలు సాగు చేస్తున్న కౌలు రైతులకు కూలీ కూడా గిట్టుబాటు కావడం లేదు. ప్రకృతి వైపరీత్యాలు వస్తే అంతే సంగ తులు. కష్టమంతా పట్టాదారుల చేతిలో పెట్టాల్సిందే. యేటా పెరుగుతున్న పంట పెట్టుబడులు, కౌలు ధర లతో కౌలు రైతులు కుదేలవుతున్నారు.



## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలలో 'కొండా' హాట్ కామెంట్స్

- పోచమ్మ మైదాన్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు
- ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి
- వైరల్ గా మారిన కొండా మురళి కామెంట్స్ - బయటపడ్డ కాంగ్రెస్ నేతల వర్గ పోరు

వరంగల్ సిటీ, జూన్ 19(ప్రజాజ్యోతి): నగరంలోని పోచమ్మ మైదాన్ జంక్షన్ లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు తూర్పు నియోజకవర్గ ముఖ్య నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని కార్యకర్తలకు స్వయంగా భోజనం వడ్డించారు.

మిగతా 4లో...

## నూతన పరిజ్ఞానంతో విద్యార్థులకు విద్యాబోధన

- బోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి
- చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి - బండారుపల్లి మోడల్ స్కూల్ లో కంప్యూటర్ ల్యాబ్ ఆవిష్కరణ
- పంచాయతీరాజ్,స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

9 లో..



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని రోడ్డుపై వంటావార్పు

**తొర్రూరు, జూన్ 19 ( ప్రజా జ్యోతి ):**తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డులో గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు పంపిణీకి నోచుకోక ప్రస్తుతానికి నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు పంపిణీ చెయ్యాలని




తొర్రూరు సిపిఎం మండల పార్టీ కార్యదర్శి యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించాలని తొర్రూరు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష 3వ రోజు వంటవార్పు కార్యక్రమం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యుడు ఎండి యాకూబ్ మాట్లాడుతూ తొర్రూరు పట్టణ కేంద్రంలోని దుబ్బతండా సమీపాన గత ప్రభుత్వం అర్హులైన నిరుపేదల కోసం 280 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇండ్లను అర్హులైన పేదలకు ఇవ్వకుండా పూర్తిగా విస్మరించిందని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు ఇవ్వాలని గతంలో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ వారు స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇండ్లను పంపిణీ చేయాలనే ఉద్దేశంతో నిరుపేదలతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను మూడు రోజుల పాటు కొనసాగించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి వెంటనే స్పందించి అర్హులను గుర్తించి నిరుపయోగంగా ఉన్న 280 ఇళ్లను తక్షణమే నిరుపేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల దశలవారీగా నిరసన కార్యక్రమాలు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు మార్క సాంబయ్య, తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు, బోర స్వామి, ఉమ్మగాని యాకయ్య, పార్టీ నాయకులు తిమ్మిడి రవి, ఎండి నజీర్, శోభ, కడుదుల శ్రీలత, రెడ్డబోయిన అరుణ, కుర్ర వరలక్ష్మి, ఎండి అమీన, సరోజ, ఎండి షమీన, రాయగిరి పద్మావతి, రెడ్డబోయిన యాకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**వెంకటాపురం జూన్ 19 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలం.కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఏఐసీసీ అగ్రనేత,పార్లమెంటు సభ్యులు,భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో మండల కాంగ్రెస్ కమిటి



ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచుకొని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.పదవుల కన్నా నమ్మిన సిద్ధాంతాల కోసం పనిచేసే జననేతకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అనునిత్యం కాంక్షిస్తూ,నిరంతరం దేశంలోని ప్రజా సమస్యలపై బిజెపి కేంద్ర ప్రభుత్వ నియంతృత్వాన్ని నిలదీస్తూ,ప్రజల పక్షాన నిలబడుతూ,నిజాయితీగా పోరాడుతున్న ఏకైక ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు.ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పాలు,పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు,కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు,యూత్ మండల అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ,బాలసాని వేణు,కళాధర్రావు,హరి,మద్దుకురి ప్రసాద్,మాజీ ఎంపీటీసీ కొండపర్తి సీతాదేవి,వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ యాలం సాయి,నాయకులు రవి,భూషణం,శ్రీను,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గుడి చైర్మన్ రాధికని మార్గమధ్యంలో దింపేసిన ఆర్టీసీ బస్ కండక్టర్

**- ఆర్టీసీ కండక్టర్లు మహిళలను అవమానపరిస్తే సహించేది లేదు బెల్లం రాధిక**






**పర్వతగిరి, జూన్ 19 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామానికి చెందిన దుడేలా మల్లికార్జున స్వామి గుడి చైర్మన్ బెల్లం రాధిక, బోయిని రేవతి, బెల్లం ఉమా ముగ్గురు మహిళలు ఉప్పరపెల్లి క్రాస్ రోడ్డు స్టేజి లో వరంగల్ వయా అనంతరం చౌటపల్లి రూట్ ఆర్టీసీ బస్సు దాదాపు మూడు కిలోల ఎండమిర్చి బస్తా, చిన్నచిన్న లగేజీ సామాన్లతో ఎక్కి ఆధార్ కార్డు చూపించి మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత టికెట్ గోపనపల్లి వరకు తీసుకొని ప్రయాణిస్తుండగా మార్గమధ్యంలో మిరపకాయ బస్తాను గమనించిన బస్ కండక్టర్ వద్దకొండ అనంతరం క్రాస్ రోడ్డు వద్ద బలవంతంగా బస్సులో నుంచి సదరు మహిళలను దింపేసి వెళ్లిపోయారు. ఈ సందర్భంగాబాధితమహిళలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్ టికెట్ పథకం లో భాగంగా మేము ఆధార్ కార్డు చూపించి టికెట్ తీసుకొని గమ్యానికి చేరక ముందే మార్గమధ్యంలో బస్సులో నుంచి బయటకు గెంటేసి వెళ్లిపోయిన సదరు కండక్టర్ పై చర్యలు తీసుకోని ఇంకోసారి మహిళలకు ఇలాంటి అవమానం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఆర్టీసీ అధికారులపై ఉందని గుర్తు చేశారు. ఇంకోసారి ఇలాంటి అత్యుత్సాహ ప్రయత్నాలు కండక్టర్లు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు

**మరిపెడ,జూన్19(ప్రజాజ్యోతి):** మరిపెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 19న మండలస్థాయిలో స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు నిర్వహించగా పలువురు విద్యార్థులు ఎంపికైనట్లు గురువారం ఓ ప్రకటనలో ఎంఈవో అనితా దేవి తెలిపారు. పోటీలలో20మందిని ఎంపిక చేయనుండగా,హాజరైన13మందిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందన్నారు.బాలుర లో ఎం.సాత్విక్నాయక్,ఎం.రోషన్,పి.చిన్న,ఆర్.జైసాయినాథ్,ఏ.వీక్షిత్,కే.సంజయ్, పి. ప్రణీత్ కుమార్,బి.వర్షిత్,ఏ.ప్రేమ్ చంద్, బాలికలలో బి.శ్రావణి,బి.నందన,ఎం. అముక్తమాల్యద, బి.వర్షిత,బి.సాత్విక జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థులు24 జూన్ జిల్లాస్థాయిపోటీలకుఎన్టీఆర్ స్టేడియంమహబూబాబాద్లోహాజరుకావలసిఉంటుందన్నారు.తల్లిదండ్రులు విద్యార్థులను తీసుకొని ఉదయం 8గంటల వరకు హాజరుకావాలని, విద్యార్థులతో పాటు వారి సర్టిఫికెట్లను కూడా తీసుకొరావాలని ప్రకటనలో పేర్కొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్**



**గార్ల, జూన్19 (ప్రజా జ్యోతి):** గార్ల మండల కేంద్రం లో నెహ్రూ సెంటర్లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ సభ పక్షనేత, ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసిన గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అందనాల రాజీవ్ నాయుడు ,జిల్లా నాయకులు షైక్ యాకూబ్ పాషా ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్నివేళలా ప్రజల వైపు నిలిచే నాయకుడు నియంతృత్వాన్ని నిలదీస్తూ, బీజేపీ పాలనలోని లోటుపాట్లను అడుగడుగునా ప్రశ్నిస్తూ నిజాయితీతో, నిస్వార్థంగా ప్రజాక్షేత్రంలో నిరంతరం పోరాడుతున్న ప్రజానాయకుడు దేశం పట్ల తపన ప్రజల పట్ల ప్రేమసత్యం పట్ల నిబద్ధత.. విలువల పట్ల విధేయతప్రజాస్వామ్యం అంటే ఎనలేని నమ్మకంభారత రాజ్యాంగంపై అపారమైన గౌరవంకాశ్మీరు నుంచి కన్యాకుమారి దాకా.. భారత్ జోడో యాత్రతో యావత్ భారత జాతిని జాగృతం చేసుకుంటూ పార్టీకి పునరుత్తేజం తెచ్చిన నేత రాహుల్ గాంధీ సమైక్య భారత స్ఫూర్తికుడు, భావి భారత ప్రధాని రాహుల్గాంధీకిజన్మదినశుభాకాంక్షలుతెలియజేశారు.అనంతరం రాహూల్ గాంధీ జన్మదిన సందర్భంగా గార్ల ప్రాథమిక పాఠశాలలో ఉన్న 50 మంది విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు అందజేసినారు ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజీవ్,జిల్లా నాయకులు యాకూబ్ పాషా,మండల కాంగ్రెస్ విద్యార్థి విభాగ మండల అధ్యక్షులు కోటేష్ నాయకులు ఉపాధ్యాయులు మాలోత్ శివ, బానోత్ వీరుతో కలిసి పంపిణీ కార్యక్రమం జరిపినారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ మార్కెట్ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు,ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా అశోక్,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు, షైక్ యాకూబ్ పాషా, కాంగ్రెస్ విద్యార్థి విభాగ మండల అధ్యక్షుడు చింతల కోటేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట శ్రీను ,కోళ్ల కుమార్ గౌడ్,గులగట్టు లెనిన్, లింగాల నాగేశ్వరరావు,జాటోత్ రమేష్,కూసుకుంట్ల ఉపేందర్ రెడ్డి, భద్రాద్రి, కడియం వెంకన్న,మాన్ సింగ్ ,భూక్యా రామ్ సింగ్ ,బోడ శ్రీకాంత్,సాగర్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న ప్రైవేటు విద్యాసంస్థలు

**-ఎంఈఓ రఘునందన్ కు వినతి పత్రం -ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు**

**పొదల లవకుమార్, దాసగాని సుమా**



**రఘునాథపల్లి, జూన్ 19 ( ప్రజాజ్యోతి ):** రఘునాథపల్లి మండలంలో కంచన పల్లి గ్రామంలో ఉన్నటువంటి ప్రైవేటు విద్యాసంస్థ విద్య హక్కు చట్టానికి (2009) విరుద్ధంగా స్కూల్ స్టేషనరీ సామాగ్రి ఇష్టానుసారంగా నచ్చిన రేట్లకు బుక్స్అమ్మకాలు జరగడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ యొక్క స్కూల్ స్టేషనరీ సామాగ్రిని అమ్మకంపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ రఘునందన్ కు వినతి పత్రం ఇవడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక కార్యదర్శి పొదల లవకుమార్, దాసగాని సుమ మాట్లాడుతూ విద్య హక్కు చట్టాన్ని (2009) తుంగలో తొక్కి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థ సేక్రేడ్ హార్ట్ హై స్కూల్ పై చర్యలు తీసుకోవలని అన్నారు కంచనపల్లి గ్రామంలో ఉన్న సేక్రేడ్ హార్ట్ హై స్కూలు పరిమితికి మించి ఫీజులు తీసుకుంటూ ప్రశ్నించిన వారితో అమర్యాదగా మాఇష్టం అంటూ దోపిడికి పాల్పడుతోంది అదేవిధంగా ఫీ రెగ్యులేషన్ కమిటీ ప్రకారం నిర్ణీత ఫీజు బోర్డును పెట్టకుండా విద్యార్థుల తల్లిదండ్రుల శ్రమ దోపిడిని చేస్తుంది కాబట్టి అయొక్క విద్యాసంస్థను తనికి చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు లేని యెడల మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గొడుగు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు మనిత్, అనిల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గంలో రాయపర్తి మండలాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా చేస్తా

**-ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు, ప్రతి పేదవాని కి-న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.**

**-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి యశస్విని రెడ్డి.**

**-రాయపర్తి మండలంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గ్రామాలలో సుడిగాలి పర్యటన**

**-పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన భూమి పూజ**



**రాయపర్తి ,జూన్ 19, ప్రజా జ్యోతి:** రాయపర్తి మండలంలోని గ్రామాలకుఒకే రోజు 22 గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి.రాయపర్తి మండలంలో 5.81 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన. గురువారం ఒకే రోజు 22 గ్రామాల్లో భూమి పూజలు చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. ప్రతి గ్రామానికీ మౌలిక వసతులు, ప్రతి పేదకీ న్యాయం జరిగేలా చూస్తాం అని ఎమ్మెల్యే హామీ.పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి , గత వారం రోజులుగా నియోజకవర్గంలోని పలు మండలాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.తాజాగా రాయపర్తి మండలంలో ఒక్కరోజే సుమారు 5 కోట్లు 81 లక్షల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తూ, పలు గ్రామాల్లో భూమిపూజలు నిర్వహించారు.ఈ శంకుస్థాపన కార్యక్రమాలు ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకూ నిరంతరాయంగా కొనసాగాయి. ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులకు భూమిపూజ జరగడంతో ప్రజల ముఖాలలో ఆనందం వెల్లివిరిసింది. గ్రామస్థులు పెద్దఎత్తున హాజరై ఎమ్మెల్యే కి జేజేలు పలికారు.శంకుస్థాపన చేసిన ముఖ్యమైన అభివృద్ధి పనుల వివరాలు సీసీ రోడ్లు %�ā% డ్రైన్లు %-% 1 కోటి 97 లక్షలు (రాయపర్తి మండలంలోని అనేక గ్రామాల్లో, రాయపర్తి%-%పెరికవేడు రోడ్డులో సెంట్రల్ లైటింగ్ %ā% రోడ్డు నిర్మాణం %-% 3 కోట్లు, అంగన్వాడీ భవనాలు పోతిరెడ్డిపల్లి %-% 12 లక్షలు, కొత్తూరు %-% 12 లక్షలు, హెల్త్ సెంటర్ %-% కాట్రపల్లి గ్రామం %-% 20 లక్షలు, గ్రామ పంచాయతీ భవనాలు, కాంట్రపల్లి %-% 20 లక్షలు, మైలారం %-% 20 లక్షలుఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పల్లెల అభివృద్ధి చెందాలి అంటే మౌలిక వసతులు ప్రాధాన్యం. రోడ్లు, డ్రైన్లు, పంచాయతీ భవనాలు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీలు %-% ఇవన్నీ ప్రజల జీవిత నాణ్యతను మెరుగుపరుస్తాయి. ఈ కార్యక్రమాలన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న ప్రగతి సంకల్పాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ప్రజా ప్రభుత్వంగా ప్రతీ పేద కుటుంబానికి, ప్రతీ గ్రామానికి అందుబాటులో ఉండాలన్నదే మా లక్ష్యం. నాలో ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనంగా ఈ అభివృద్ధి శంకుస్థాపనలు నిలుస్తాయి. పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుంది, అని వారు అన్నారు.ఈ కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. అభివృద్ధి పనుల ప్రారంభంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ ఒకే రోజు కార్యక్రమం రాయపర్తి మండల అభివృద్ధిలో చరిత్రాత్మక ఘట్టంగా నిలిచింది.



# పాఠశాలలకు మంజూరైన వంటపాత్రలు

**- పంపిణీ చేసిన విద్యాశాఖ అధికారి**



**వెంకటాపురం జూన్ 19 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలం రాష్ట్ర ప్రభుత్వం స్కూలు పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి 45 సెలెక్టెడ్ పాఠశాలలకు వంటపాత్రలు మంజూరయ్యాయని మండల విద్యాశాఖ అధికారి జి.వి.వి సత్యనారాయణ తెలిపారు.గురువారం వాటిని ఆయన చేతుల మీదుగా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ..వంట పాత్రలను జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని,మెనూ పాటిస్తూ రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించాలని తెలియజేయడంజరిగింది.ఈకార్యక్రమంలోనాయకులగూడెం,రంగరాజుపురం కాలనీ ప్రధానోపాధ్యాయులు పి సూర్య నారాయణ,ఎన్ నరసింహస్వామి,భుజంగరావు,సి.ఓ.ఆదిలక్ష్మి,యశోద,సి.ఆర్.పి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కూలీకి వెళ్లి అనంత లోకాలకు

**- గుండెపోటుతో యువకుడు మృతి**

**- ఖమ్మం జిల్లా కేంద్రంలో ఘటన**

**- మరిపెడ మండలం అమీర్య తండాలో విషాదఛాయలు**



**మరిపెడ,జూన్19(ప్రజాజ్యోతి):**కుటుంబ పోషణకు పని కోసం పట్నానికి వెళ్లిన యువకుడు గుండెపోటు గుర్తై మృతి చెందాడు. ఈ హృదయ విదారక ఘటన ఖమ్మం జిల్లా కేంద్రంలో గురువారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం మూలమరితండ గ్రామపంచాయతీ పరిధిలో ని అమీర్య తండాకు చెందిన వాంకుడోత్ అమీర్య (35) ది వ్యవసాయ కుటుంబం.భార్య ఇద్దరు కుమారులు కలరు.పిల్లల చదువు నిమిత్తం మరిపెడ పట్టణ కేంద్రంలో నివాసం ఉంటూ ఖమ్మంలో సుతారి పనికి వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.ఈ నేపథ్యంలోనే గురువారం కూడా రోజు మాదిరిగా ఖమ్మం కూలీకి వెళ్ళాడు. ఈ క్రమంలో పనిచేస్తూ ఛాతిలో నొప్పి వస్తుందని మేస్త్రీకి తెలిపాడు.వెంటనే వారు ఆస్పత్రికి వెళ్లి చూయించుకోవాల్సిందిగా సూచించారు.ఆసుపత్రికి వెళ్తామని బయలుదేరి ఒక్కసారిగా కుప్పకూలాడు. వెంటనే తోటివారు గమనించి దగ్గరికి వెళ్లి చూడగా అమీర్య విగత జీవిగా పడి ఉన్నాడు.కుటుంబ సభ్యులు హుటాహుటిన బయలుదేరి వెళ్లగా అప్పటికే అమీర్య మృతి చెందినట్లు గుర్తించారు.అమీర్య మృతితో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# బిజెపి విజయసంకల్ప సభ



**చిట్యాల( ప్రజా జ్యోతి) జూన్ 19:**మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో గురువారం భారతీయ జనతా విజయ సంకల్ప సభను బి.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏడు నూతల నిషిధర్ రెడ్డి, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వికసిత్ భారత్ జిల్లా కన్వీనర్ జన్నె మొగిలి లు హాజరైన అనంతరం మాట్లాడుతూ దేశ ప్రజల కోసం వివిధ రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. 11 సంవత్సరాలుగా ఎనలేని సేవాలాందిస్తున్న బిజెపి పార్టీ వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం బిజెపి కార్యకర్తలంతా ఏకతాటిపై సైనికుల పనిచేసే బాధ్యత ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ సుద్దాల వెంకటరాజ వీరు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిబ్ గుండ సురేష్ మూర్చల అధ్యక్షులు ఉపాధ్యక్షులు శక్తి కేంద్రాల ఇన్చార్జీలు బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ స్వామి అనిల్ సంపత్ సురేందర్ మహేష్ ప్రభాకర్ చారి అశోక్ రాజు మహేష్ వంశీ సుధాకర్ రెడ్డి వెంకటేశ్వర్లు వీరస్వామి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న ప్రైవేటు విద్యాసంస్థలు

**- ఎంఈఓ రఘునందన్ కు వినతి పత్రం**

**- ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొదల లవకుమార్, దాసగాని సుమా**

**రఘునాథపల్లి, జూన్ 19 ( ప్రజాజ్యోతి ):** రఘునాథపల్లి మండలంలో కంచన పల్లి గ్రామంలో ఉన్నటువంటి ప్రైవేటు విద్యాసంస్థ విద్య హక్కు చట్టానికి (2009) విరుద్ధంగా స్కూల్ స్టేషనరీ సామాగ్రి ఇష్టానుసారంగా నచ్చిన రేట్లకు బుక్స్అమ్మకాలు జరగడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ యొక్క స్కూల్ స్టేషనరీ సామాగ్రిని అమ్మకంపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ రఘునందన్ కు వినతి పత్రం ఇవడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక కార్యదర్శి పొదల లవకుమార్, దాసగాని సుమ మాట్లాడుతూ విద్య హక్కు చట్టాన్ని (2009) తుంగలో తొక్కి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థ సేక్రేడ్ హాట్ హై స్కూల్ పై చర్యలు తీసుకొవలని అన్నారు కంచనపల్లి గ్రామంలో ఉన్న సేక్రేడ్ హార్ట్ హై స్కూలు పరిమితికి మించి ఫీజులు తీసుకుంటూ ప్రశ్నించిన వారితో అమర్యాదగా మాఇష్టం అంటూ దోపిడికి పాల్పడుతోంది అదేవిధంగా ఫీ రెగ్యులేషన్ కమిటీ ప్రకారం నిర్ణీత ఫీజు బోర్డును పెట్టకుండా విద్యార్థుల తల్లిదండ్రుల శ్రమ దోపిడిని చేస్తుంది కాబట్టి అయొక్క విద్యాసంస్థను తనికి చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు లేని




యెడల మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గొడుగు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు మనిత్, అనిల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

**- యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు**



**మరిపెడ,జూన్19(ప్రజాజ్యోతి):** యుఎస్ఎఫ్ఐఆధ్వర్యంలోమరిపెడడోర్నకల్‌లోమహబూబాబాద్,తొర్రూరు, దంతాలపల్లి బయ్యారం,గార్ల,మండలాల్లో సర్వే నిర్వహించడం జరిగింది అని యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు మాట్లాడుతూ.. మరిపెడ తహసిల్దార్ కృష్ణవేణికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసిన యుఎస్ఎఫ్ఐ నాయకులు ప్రైవేట్ పాఠశాలలో విచ్చలవిడిగా పాఠ్యపుస్తకాలు ఎమ్మార్పీ రేటు కంటే అధిక రేట్లకు విక్రయిస్తున్న ప్రైవేటు పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని యూనిఫామ్ అధిక రేట్లకు విక్రయిస్తున్నారు పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు యూనిఫాంసు టైం బెల్టులు విద్యను వ్యాపారం చేస్తున్నటువంటి ప్రైవేట్ పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని వీరబాబు తహసిల్దార్ కృష్ణవేణికి వివరించారు రిజిగ్నేషన్ ఉన్నటువంటి పేరుతో కాకుండా మరొక పేరుతో నడుపుతున్న ప్రైవేట్ పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని క్వాలిఫికేషన్ లేనటువంటి ఉపాధ్యాయులతో ప్రైవేట్ పాఠశాలలు నడుపుతున్న యాజమాన్యాల పైన అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని హాస్టల్ లో వార్డెన్లు స్థానికంగా హాస్టల్ వార్డెన్లు ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న మెనూ ప్రతి విద్యార్థికి అందాలని అధికారులు ఆకస్మిక తనిఖీ లు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్లో ఉన్నటువంటి క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లు రేషన్ కార్డులు వేగవంతం చేయాలని ప్రజలకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని యుఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు జాటోత్ నాగేష్ నరేష్,శ్రీను,ప్రణయ్,క్రాంతి,జస్వంత్,కిరణలూనావత్,సురేష్,సాయి,శ్రీకాంత్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలలో 'కొండా' హాట్ కామెంట్స్

**- పోచమ్మ మైదాన్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు**

**- ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి**

**- వైరల్ గా మారిన కొండా మురళి కామెంట్స్**

**- బయటపడ్డ కాంగ్రెస్ నేతల వర్గ పోరు**

**వరంగల్ సిటీ, జూన్ 19(ప్రజాజ్యోతి):** నగరంలోని పోచమ్మ మైదాన్ జంక్షన్ లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు తూర్పు నియోజకవర్గ ముఖ్య నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని కార్యకర్తలకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ యాత్ర ద్వారా అన్ని వర్గాల సమస్యలను తెలుసుకుని తెలంగాణలో కులగనణ ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని కొండా మురళి తెలిపారు. దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలిపారు. తదుపరి కొండ మురళి చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. ఎమ్మెల్యేలు రేవూరి, కడియం పై పరోక్షంగా హెచ్చరించారు. అలాగే ఇటీవల నగరంలో కొండా మురళి పర్యటనల సందర్భంలో వరంగల్ పోలీసులు తనకు ఎస్కార్ట్ గా వ్యవహరించారన్న కారణంతో వరంగల్ సిపి పోలీసులను వివరణ కోరారు. దీనిపై కొండ మురళి కామెంట్ చేస్తూ తన ఎస్కార్ట్ వ్యవహారంపై దృష్టి పెట్టకుండా ముందు మీ డిపార్ట్మెంట్ కోవర్టుల పనిపట్టండి అని సిపికి అడ్వైస్ చేశారు. అలాగే కనుబొమ్మలు లేని నాయకుడు టిడిపి ని భ్రష్టు పట్టించి



చంద్రబాబును ఓడించి, కెసిఆర్ కు వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ లో నాటి ఎన్కౌంటర్ స్పెషలిస్ట్ తిష్టవేశాడని అన్నారు. 75 ఏళ్ల దరిద్రుడు, ముసలోడు పరకాల ఎమ్మెల్యే అయ్యాడాని రేవూరి ప్రకాష్ రెడ్డి పై కామెంట్ చేశారు. ఎన్నికలకు ముందు మా వద్దకు వచ్చి ఆ నేత మా కాళ్లు పట్టుకొని ఈసారి సీటు నాకు వదిలిపెట్టమనీ బ్రతిమిలాడాడని అన్నారు. బయట పార్టీ నుంచి వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరిన మీకు ఇజ్జత్ ఉంటే మీ పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలవాలని కొండా మురళి బహిరంగ సవాల్ చేశారు. ఈ కామెంట్లతో కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా ఉన్న విభేదాలు బహిర్గతమయ్యాయి. మంత్రి కొండా సురేఖకు జిల్లా ఎమ్మెల్యేలు సహకరించడం లేదనే వాదనకు ఈ కామెంట్లు బలం చేకూర్చాయి. ఈ వాఖ్యలపై ఆ నేతలు ఎలా స్పందిస్తారో, ఈ వివాదం ఎటు దారితీస్తుందో వేచి చూడాలి.

# రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలి

**చిట్యాల( ప్రజా జ్యోతి) జూలై 19:** రైతులు తమ పంటల మార్పిడి ఆలంబించుకోవాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సునీల్ కుమార్ అన్నారు గురువారం ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన రైతులందరూ డ్రిప్ మరియు స్ప్రింక్లర్ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇటీవల ముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశంలో, ప్రతి అర్హ రైతుకు ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీ పథకాలను అందించాలని ఆదేశించారని తెలిపారు. 2024-25 సంవత్సరంలో చిట్యాల మండలంలో పండ్ల తోటలు కూరగాయలు మిరప పత్తి, మొక్కజొన్న, ఆయిల్ ఫామ్ మరియు మల్బరీ తోటలకు 142 మంది లబ్ధిదారులకు 143.12 హెక్టార్లకు గాను దాదాపుగా 90 లక్షల సబ్సిడీ వరకు డ్రిప్ మరియు స్ప్రింక్లర్ల పరికరాలను ఉద్యాన శాఖ ద్వారా రాయితీ రూపంలో రైతులకు అందించడం జరిగిందన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతుల వినియోగం వలన తక్కువ నీటితో ఎక్కువ దిగుబడులు సాధ్యపడతాయని, ఇది సమర్థవంతమైన నీటి వినియోగానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి, మాజీ సర్పంచ్ ముకిరాల మధు వంశీకృష్ణ , సిగ్నెట్ కంపెనీ ఏరియా మేనేజర్ రాజు, జైన్ కంపెనీ ప్రతినిధి శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై బెల్ట్ బహుకరించిన ప్రధానోపాధ్యాయురాలు

**జనగామ (కొడకండ్ల) జూన్ 19 (ప్రజాజ్యోతి) :** కొడకండ్ల మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.శోభ తన సొంత ఖర్చులతో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ గురువారం సంతోషంగా టై, బెల్ట్ బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తస్లీమా, రాజశేఖర్, ఏఏపిసి ఛైర్మెన్ సైధమ్మ పాల్గొనడం జరిగింది. అలాగే చివరి రోజు బడి బాట లో భాగంగా ఆటలపోటీలు నిర్వహించి విజయవంతంగా పూర్తి చేసుకోవడం జరిగింది.



# రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు

**హసన్ పర్తి, జూన్-19(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాయ్ బరేలి నియోజకవర్గం ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా పూజలు నిర్వహించిన హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండల కేంద్రంలోని ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, 66 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనపర్తి కిరణ్,1 వ డివిజన్ అధ్యక్షులు చిర్ర నరేష్,మాజీ దేవస్థానం చైర్మన్ జన్ను రవీందర్, మాజీ ఉపసర్పంచ్ బస్కూరి శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి వింజమూరు వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షులు తాళ్ల మధు, మండల కిసాన్



జిల్లా అధ్యక్షులు వట్టే శ్రీనివాస్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు నక్క రవి, మేకల ఆనంద్,సోషల్ మీడియా కోఆర్డినేటర్బిగుళ్ల సురేష్, పెద్దమ్మ రాం నరసింహులు,పోతరాజు ప్రభాకర్,చందరాజు, సంతోష్, చాణిక్య రెడ్డి,చిలుక రమేష్ యాదవ్, పెద్దమ్మ సురేష్, శీలం రమేష్, ముల తిరుపతి.తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ సమాఖ్యలపై జాతీయ స్థాయి శిక్షణప్రతినిధుల క్షేత్ర సందర్శన





**భీమదేవరపల్లి , జూన్ 19 ప్రజా జ్యోతి:** ఆదర్శ సమాఖ్యల నిర్వహణపై ఏపిఎంఏఎస్ సంస్థ ఆధ్వర్యంలో జూన్ 17 నుండి 25 వ తేది వరకు హైదరాబాద్లో జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ శిక్షణలో మహారాష్ట్ర రాష్ట్రంలోని ఎంఏవిఐఎం సంస్థ నుండి 25 మంది , హెచ్.సి.ఎల్ ఫౌండేషన్ నుండి 6 మంది, మొత్తం 31 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా, 3 వ రోజు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని భరతమాత మండల సమాఖ్య, నవచైతన్య గ్రామ సమాఖ్య, హర్షిత గ్రామ సమాఖ్య, అనుబంధ ఎస్ హెచ్ జి లను సందర్శించారు. సంఘాలు, సమాఖ్యలు నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాల అమలును ప్రత్యక్షంగా అధ్యయనం చేశారు. సంఘాలను పరిశీలించిన ప్రతినిధులు మాట్లాడుతూ, ఇక్కడి సంఘాలు, సమాఖ్యలు అత్యుత్తమంగా నిర్వహించబడుతున్నాయనీ, ఇతర రాష్ట్రాలకు కూడా ఇవి మోడల్గా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్శనను ఏర్పాటు చేసిన భరతమాత మండల సమాఖ్యకు, సెర్ప్ కార్యాలయానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ జిల్లా కార్యాలయం నుండి ఏపిడి వెంకటేశ్వర్లు, డిపిఎం అనిల్ కుమార్, ఏపిఎం దేవానంద్, కోటేశ్వర్, భారత్ మాత మండల సమాఖ్య అధ్యక్షురాలు షబానా,సీసీలు, మండల సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఏపిఎంఏఎస్ ప్రధాన కార్యాలయం మురళి, శ్రీనివాస్, అక్షయ హాజరయ్యారు.

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షులుగా చింతకింది కృష్ణమూర్తి, నాసగొని శీను

**రఘునాథపల్లి, జూన్ 19 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రఘునాథపల్లి కి చెందిన సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులుగా నా సగొని శీను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



గురువారం జనగామ పట్టణంలోని గాయత్రి గార్డెన్ లో టి డబ్ల్యు ఎఫ్ జిల్లా రెండవ మహాసభ జరిగింది. రాష్ట్ర నాయకత్వం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# పోలీసులు,ప్రజల మధ్య బంధం బలోపేతమే అభయ మిత్ర లక్ష్యం

**వాజేడు, జూన్ 19, (ప్రజాజ్యోతి):** పోలీసులు,ప్రజల మధ్య బంధాన్ని బలోపేతం చేయడమే అభయ మిత్ర లక్ష్యం అని పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల రైతు వేదికలో యువకులకు, మహిళలకు, రైతులకు అభయ మిత్రపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీసులకు, ప్రజలకు మధ్య బంధాన్ని బలోపేతం చేయడమే ముఖ్య లక్ష్యం అని అన్నారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు శాఖ పరంగా సిద్ధంగా ఉంటామన్నారు. అలాగే డ్రగ్స్, సైబర్ క్రైమ్, నకిలీ విత్తనాల విక్రయం, ఫోక్సో యాక్ట్, వివిధ నేరాల గురించి ప్రజలు తెలుసుకొని అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోతే వాహనం సీజ్ చేసి, జరిమానా విధించడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. అన్ని గ్రామాలలో నేటి నుండి ప్రత్యేక



తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఒకే ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించకూడదని, వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్, డ్రైవర్ లైసెన్స్, వాహన లైసెన్స్ తప్పనిసరిగా వాహనంలో ఉంచుకోవాలని అన్నారు. వాహనదారులకు ఎటువంటి పత్రాలు లేకపోయినా వాహనం సీజ్ చేసి, జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. అలాగే వాహనాలు నడిపేటప్పుడు అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అజాగ్రత్తగా నడపడం వలన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అనంతరం రాంపూర్ గ్రామ యువతకు వాలీబాల్ కిట్టు అందజేశారు.

## హత్య కేసులో నిందితుల రిమాండ్

**మరిపెడ,జూన్19(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని డీఎస్ ఆర్ జెండాల తండాలో హత్య ఉదంతంలో నిందితులైన ఆరుగురు లో నలుగురిని మరిపెడ పోలీసులు గురువారం కోర్టులో ప్రవేశ పెట్టారు.కోర్టు వారికి రిమాండ్ విధించినట్లు ఎస్ఐ సంతోష్ తెలిపారు. మిగతా ఇద్దరూ పరారీలో ఉన్నారని వారిని త్వరలో పట్టుకుంటామని ఎస్ఐ వెల్లడించారు.

## రాహుల్ గాంధీ జన్మదినాన్ని ఘనంగా జరిపిన బందెల

**హసన్ పర్తి, జూన్-19(ప్రజాజ్యోతి):** ఏఐసీసీ అగ్ర నేత,ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య ఆధ్వర్యంలో గురువారం హసన్ పర్తి మండలం భీమారంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య బర్త్ డే కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. అనంతరం రాజభద్రయ్య మాట్లాడుతూ భారత దేశంలో అలుముక్కు చీకట్లను చీల్చుకుంటూ ఉదయిస్తున్న సూర్యుడు, భావి భారత ప్రధాని, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్ళ రమేష్ గౌడ్, రావుల రాంబాబు, తాళ్లపెల్లి రమేష్, బన్నీ, ప్రసాద్, దేవేందర్, వడ్డే కుమార స్వామి, ఉసిల్ల నర్సింగరావు, కొండల్ రెడ్డి, కిరణ్ సాయి తదితరులు పాల్గొన్నారు.




## నేటితో ముగిసిన రెవెన్యూ సదస్సులు

**శాయంపేట జూన్ 19 ప్రజా జ్యోతి :** నేటితో భూభారతి రెవెన్యూ సదస్సులు ముగిసాయని ఆర్డీవో నారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతిలో భాగంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించింది. ఇందులో భాగంగా ఈనెల 3 నుంచి 19 వరకు శాయంపేట మండలంలోని 24 గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించి రైతుల నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. గురువారం చివరి రోజున శాయంపేట గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించగా ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పాల్గొని 333 దరఖాస్తులను స్వీకరించామని తెలిపారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. నేటితో మండల వ్యాప్తంగా దరఖాస్తుల స్వీకరణ ముగిసిందని దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఎవరైనా దరఖాస్తులు ఇవ్వనివారు ఉంటే ఈ రోజున తహసిల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని అన్నారు. వారి వెంట తాసిల్దార్ సత్యనారాయణ ఆర్ ఐ రమేష్, తదితరులు ఉన్నారు.



## రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ

**హసన్ పర్తి, జూన్-19(ప్రజాజ్యోతి):** పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు, ఏఐసిసి అగ్రనేత, రాయ్ బరేలి పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల పిలుపు మేరకు వరంగల్ అర్బన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేతిర్ దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు హసన్ పర్తి మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హసన్ పర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీర సుధాకర్ నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడ్డం వరుణ్,వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల పవన్ కళ్యాణ్ యాదవ్ హాజరయ్యారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్ల విష్ణు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకోసం శ్రేమించే నిరంతర శ్రామికుడు 'రేవూరి'

**-బిఆర్ఎస్ అసత్య ప్రచారాలు నమ్మదు-రాజకీయ స్వలాభం కోసం అమాయకులను బలిచేయద్దు**

**-అర్హులైన వారికి విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు**



**గీసుగొండ, జూన్ 19 (ప్రజాజ్యోతి)::** ప్రజలకోసం శ్రేమించే నిరంతర శ్రామికుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అని 16వ డివిజన్ గరీబ్ నగర్ అధ్యక్షుడు దుపాకి సంతోష్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ దాసారాపు సారన్నా తెలిపారు. వరంగల్ నగరంలోని 16వ డివిజన్ గరిబ్ నగర్ పరిధిలోని గరీబ్ నగర్ నందుగురువారం స్థానిక కార్పొరేటర్ బిఆర్ఎస్ నాయకులు చేసిన అసత్య ప్రచారాలను తిప్పికొడుతూ స్థానిక మహిళా వికలాంగురాలు లింగంపల్లి నిర్మల ఇంటిని సందర్శించి వారికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాని అందించారు. 16వ డివిజన్ గరీబ్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ దాసారాపు సారన్నా ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో 16 డివిజన్ అధ్యక్షులు దుపాకి సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు ఆలస్యం అవుతున్నాయని తెలుసుకున్న టిఆర్ఎస్ నాయకులు అదే అదునుగా చూసుకొని అమాయకురాలైన మహిళలను ముందు పెట్టి వారి రాజకీయ స్వలాభం కోసం ప్రయత్నం చేస్తు టిఆర్ఎస్ నేతలు విఫలమయ్యారు అని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో చేసిన కమిషన్లకు, అక్రమాలకు పాల్పడిన వారు ప్రజా ప్రభుత్వం పై దుష్ప్రచారం చేయడానికి పూనుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అక్రమాలకు, అరాచకాలకు తావు లేకుండా అభివృధే ధ్యేయంగా పని చేస్తున్న ప్రజా ప్రభుత్వ ని చూసి ఓర్వలేక గరీబ్ నగర్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నేతలు అమాయకపు దళిత మహిళ వికలాంగురాలను చూపిస్తూ బిఆర్యస్ పార్టీ రాజకీయ స్వలాభం కోసం అసత్య ప్రచారాలకు పాల్పడుతున్న టిఆర్ఎస్ నేతలకు మాటలను ఖండించారు. ఇలాంటి ఉదంతాలను అసత్య ప్రచారాలను గరీబ్ నగర్ ప్రజలు నమ్మదు, టోపీ పెట్టుకున్న నాయకులు వస్తున్నారు మనకు టోపీ పెడుతారు జాగ్రత్త అని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇల్లు ఇవ్వకపోగా కనీసం ఒక తెల్ల రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపనపోలేదు ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. గరీబ్ నగర్ ప్రజలకు మాయమాటలు చెప్పి సుమారు 18 మంది ఇండ్లను కూలగొట్టి ఇల్లు ఇస్తాము అని ఓట్ల కోసం రాజకీయం చేసిన పార్టీ బి ఆర్ యస్ పార్టీ ఈ రోజు ప్రజా ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మా ఇండ్ల పై మాట్లాడే నైతిక హక్కు లేదు అని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నియమ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చే దిశగా మన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి కృషి చేస్తారని వారు తెలిపారు. అంతేకాకుండా గరీబ్ నగర్ ప్రజలను మాయ మాటలతో మభ్యపెడుతూ పది సంవత్సరాలు కాలయాపన చేసిన బీఆర్ఎస్ పార్టీ పేద ప్రజల బాధలు వారి గోడు వినకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరించి భూ కబ్జాలకు, అక్రమ లకు పాల్పడి ఇప్పుడు గరీబ్ నగర్ లో జరుగుతున్న అభివృద్ధిని చూసి మతిభ్రమించిన టిఆర్ఎస్ నాయకులు ప్రజాక్షేత్రంలోకి రావడానికి ఏ ఆధారం లేక అమాయక ప్రజలను మోసపరుస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తూ తిరగడం వారికి అలవాటైపోయింది. వరంగల్ జిల్లాలోనే మచ్చలేని నాయకుడిగా సుధీర్గ రాజకీయ అనుభవం ఉన్న నేత పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పై తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదు అని ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని తెలిపారు. బి ఆర్ యస్ నాయకులు ఆకాశం పై ఉమ్మితే అది వారి మొఖం పై పడుతుంది అని వారు గ్రహించాలి అని అన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతర శ్రామికుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల ఎంపికలో పారదర్శకంగా చిత్తశుద్ధితో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ పనిచేస్తున్నారు, ఏ ఒక్క లబ్ధిదారుల దగ్గర కూడా ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సలహాలు సూచనలు తీసుకోని పనిచేస్తుందని తెలిపారు. కావాలనే కాంగ్రెస్ పార్టీ పైన కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన బి.ఆర్ఎస్ నాయకులు బురద చల్లుతున్నారు. ఏ ఒక్క లబ్ధిదారుడు దగ్గరైన డబ్బులు వసూలు చేసినట్టు రుజువు చేయిస్తే ఎంతటి శిక్షకైనా సిద్ధమేనని వారు అన్నారు. బి ఆర్ యస్ నాయకులు మీరు బహిరంగ చర్చకు సిద్దామా అని అన్నారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు పంపిణీ జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి విడతలవారీగా ఇండ్లు వచ్చే విధంగా శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ తీసుకుంటారని తెలిపారు. గతంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి 93, 95 సర్వే నెంబర్ల లో భూ అక్రమాలకు పాల్పడి గరీబ్ నగర్ లోని పేద ప్రజలకు వచ్చే స్థలాని వారి సహచరులకు, బినామీలకు కట్టబెట్టి గరీబ్ నగర్ ప్రజలకు సొంత ఇంటి స్థలము లేకుండా చేసారు. గరీబ్ నగర్ లోని సొంత ఇంటి లేని వారికి సర్వేనెంబర్ 93 95లో ఇల్లు ఇప్పిండం కోసం ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కొండేటి కొమరా రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లెం సుధాకర్, గరీబ్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసారపు సారన్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెక్కలక్ష్మి రమేష్, అఫ్రీన్, అంకేశ్వరపు రాజు, పిట్టల అనిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు జానీ, హుజూర్, జన్ను రాజు, మార్త రాజశేఖర్, గుర్రం వెంకటేశ్వర్లు, పరకాల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లెం సాయి కుమార్, గొట్టిముక్కుల పరిపూర్ణ చారి గుర్రపు వెంకటేశ్వర్లు శివరాత్రి పెద్ద వెంకన్న. కృష్ణ, పోలేబోయిన శివ, బిర్రు ప్రసాద్, కె.మోహన్, జన్ను రాజు తక్కల్లపల్లి రాజశేఖర్, నూరూజహాన్, గొర్రె కరుణాకర్ ఐత అశోక్, జన్ను కళ్యాణ్, భరద్వాజ్. శివరాత్రి చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి




**పాలకుర్తి జూన్ 19/ ప్రజా జ్యోతి /** మండల కేంద్రంలోని బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పల్లవి ఆదేశాల మేరకు గురువారం బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల తో ఎంఈఓ పోతుగంటి నరసయ్య ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి అధ్యక్షతన పాఠశాల విద్యార్థులకు కళాకారులతో పాటలు, పల్లె సుద్దులుతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామ%శీ%లో ఎంఈఓ పోతుగంటి నరసయ్య ఆధ్వర్యంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి శోభారాణి అధ్యక్షతన ప్రైమరీ స్కూల్ ఉపాధ్యా యులు 'విద్యార్థులకు పాటలు ,పల్లె సుద్దుల రూపంలో పాఠశాల పిల్లలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని పిల్లలకు మెను ప్రకారం భోజన వసతి, పాఠశాలలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు గట్టగల్ల సంజీవ, టీం లీడర్ బానోత్ గణేష్, జనగామ శంకర్,, కారుపోతుల సోమయ్య కేమిటి కనకరాజు,సంజీవ్ నాయక్ పన్నీరు కనకరాజు, అనపర్తి స్వప్న ,,రంజాన్ బి,పద్మ, చల్ల చామంతి చల్ల మమత ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు




**హనుమకొండ, జూన్ 19(ప్రజాజ్యోతి):** ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగానే హన్మకొండ నక్కలగుట్టలోని వైబ్రే%శీ%ట్ అకాడమీలో తితిదే ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో యోగాలో భాగమైన ప్రాణాయామం, ఆసనాలు, సూర్య నమస్కారాలు చేయించడం జరిగింది. తదనంతరం మాట్లాడుతూ ఒకే భూమి – ఒకే ఆరోగ్యం అనే నినాదంతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరగడం భారతీయులందరిగా మనం గర్వించదగ్గ విషయమని ఈ దేశంలో పుట్టినయోగ విశ్వవ్యాప్తం చేయడం అనేది చాలా గొప్ప విషయమని తెలియజేశారు. యువత యోగ చేయడం వల్ల మానసిక , శారీరక ప్రశాంతత కలుగుతుందని తద్వారా శక్తివంతమైన భారతవని వృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం టిటిడి కార్యక్రమ నిర్వాహకుడు రామిరెడ్డి కృష్ణమూర్తి, వైబ్రే%శీ%ట్ అకాడమీ చైర్మన్ సిహెచ్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ టి. శేషు కుమార్, టి. సహజ, జి. షామిలి, గుమ్మడి రామ్ , యోగా సాధకులు శ్రీవిద్య రాజేష్ లు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆశాజ్యోతి ఎర్రబెల్లి ప్రదీపన్న

**- బీజేపీ ఖిలా వరంగల్ మండలాధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్- 42వ డివిజన్లో ఘనంగా ప్రదీప్ రావు జన్మదిన వేడుకలు**



**వరంగల్ సిటీ, జూన్ 19 (ప్రజాజ్యోతి):** బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదిన వేడుకలు నగరంలోని 42వ డివిజన్లో ఘనంగా నిర్వహించారు. డివిజన్ ముఖ్య నాయకులు బక్కి రంజిత్ ఆద్వర్యంలో గురువారం ఉదయం శంభునిపేట జంక్షన్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీజేపీ ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు తాళ్లపెల్లి అర్జున్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రంజిత్, అర్జున్ గౌడ్ లు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ సహాయం చేసే గుణం కలిగిన వ్యక్తి, పేద ప్రజల ఆశాజ్యోతి ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆయురారోగ్యాలతో, న ం ఖ న ం తో షా ల తో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక బిజెపి సీనియర్ నాయకులు కందగట్ల సారంగపాణి, శ్రీ రామోజు మోహనాచారి, ఆరే కార్తిక్, దూడ పరమేశ్వర్, చాపల నాగరాజు, దారబోయిన అనిల్, దుబ్యాల అశోక్, క్యాతం రంజిత్, బోయిని రాజు, తంగెళ్ళ శివ, ముత్తినేని విజయ్ చందర్, గాదె రాకేష్, ఆవునూరి రంజిత్, పందిరి చందు, నాకీర్తి తిరుపతి, ఆకుతోట అజయ్ మరియు బీజేపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కొత్తగూడ జూన్ 19 ప్రజాజ్యోతిః** కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలనుకొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో ఘనంగా



రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా మండల నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ... భారతదేశానికి మార్గదర్శకులు అని రాబోవు ఎన్నికలలో మెజారిటీ సీట్లు కాంగ్రెస్ పార్టీవేనని భవిష్యత్తు ప్రధాని రాహుల్ గాంధీ అని దేశ భవిష్యత్తు ను బడుగు బలహీన వర్గాలను జోడో యాత్ర ద్వారా ఎకతాటి పై నడిపించిన ఘనత రాహుల్ గాంధీకి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో.. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, డిసిసి సభ్యులు వీరనేని వెంకటేశ్వరరావు,అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్,మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్,మాజీ వైస్ ఎంపీపీ కడబోయిన జంపయ్య,మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్,మండల యువజన అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి,జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ నోముల ప్రశాంత్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర చారి,ఉపాధ్యక్షులు చొప్పరి కుమార్,టౌన్ ఉపాధ్యక్షులు వెలుదండి వేణు, కాట్రోజు బిక్షపతి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్,యాదగిరి కిరణ్, దోనాల లక్ష్మి నారాయణ, గోపి, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## నిధుల సేకరణ పూర్తిచేసిన ఓబెన్ ఎలక్ట్రిక్

**వరంగల్ సిటీ, జూన్19(ప్రజాజ్యోతి):**ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ తయారీ సంస్థ ఓబెన్ ఎలక్ట్రిక్ తన సిరీస్ ఎ రౌండ్ నిధుల సేకరణను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ రౌండ్ లో మొత్తం రూ. 100 కోట్లను సేకరించినట్లు గురువారం సంస్థ ప్రకటించింది. ఇందులో జనవరిలో రూ. 50 కోట్లు, మేలో పొడిగించిన సిరీస్ ఏ రౌండ్ లో అదనందా



రూ. 50 కోట్లు ఉన్నాయి. ఈ రౌండ్ లో హీలియోస్ హెూల్డింగ్స్, శారద ఫ్యామిలీ ఆఫీస్, కే ఫ్యామిలీతో పాటు మరికొందరు పెట్టుబడిదారులు పాల్గొన్నారు. ఈ నిధులను ఓబెన్ ఎలక్ట్రిక్ తన కార్యకలాపాలను విస్తరించడానికి, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి, డీలర్ షిప్ నెట్వర్క్ ను విస్తరించడానికి కొత్త ఎలెక్ట్రిక్ మోటార్ సైకిళ్లను అభివృధి చేయడానికి వినియోగించనుంది. 2026 ఆర్థిక సంవత్సరం నాటికి 50కి పైగా నగరాల్లో 150 కి పైగా షోరూమ్ లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది వరకే పంజాబ్, గుజరాత్, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్గఢ్, ఒడిశా వంటి కీలక మార్కెట్లలోకి ప్రవేశించిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## శివనగర్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**వరంగల్ సిటీ, జూన్19(ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను శివనగర్ అంగన్వాడీ (అండర్ బ్రిడ్జి) కేంద్రంలో కాంగ్రెస్ లీగల్ సెల్ వరంగల్ జిల్లా చైర్మన్ శామంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పిల్లలు, గర్భిణీల మధ్య కేక్ కట్ చేసి పండ్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకురాలు రావుల విజయ రాంచందర్, రాధిక, నాయకులు పట్టూరి సుధాకర్, తిరునగిరి వెంకన్న, తొగరు కృష్ణ, రాజు, శ్రీధర్, మధు, అంగన్వాడీ కేంద్రం నిర్వాహకులు వాణిశ్రీ, ఉమాదేవి, నిర్మల, అనూష, ఇశ్రాల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ జన్మదినం దేశ ప్రజల ఆదర్శం

**పాలకుర్తి జూన్19/ ప్రజా జ్యోతి /**
కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ జన్మదినాన్ని మండల కేంద్రంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ నిజాయితీ, ధైర్యం, ప్రజా సంక్షేమం పట్ల గల నిబద్ధతకు ప్రతీక. భారత రాజకీయాల్లో వారు పాత్ర అపూర్వమైనదని, యువతకు ఆదర్శంగా నిలిచేలా వారు నడిచిన మార్గం, పోరాటం ప్రేరణ కలిగించేవిగా ఉందని, తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరంగా పోరాడిన మహా నాయకుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక



సత్యనారాయణ, మండల అధ్యకాహులు గిరగాని కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య, కార్యదర్శి పన్నీరు వెంకన్న, సీనియర్ నాయకులు పెనుగొండ రమేష్,యువజన నాయకులు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో క్షయరహిత జిల్లాగా మారుద్దాం

### - జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు

**వరంగల్ సిటీ, జూన్ 19(ప్రజాజ్యోతి):**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వరంగల్, టీబీ అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో పిల్లల్లో క్షయ వ్యాధి నివారణ గురించి అవగాహన , శిక్షణ కార్యక్రమం నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీ సాంబశివరావు మాట్లాడుతూ డివిజన్, మండల స్థాయిల్లో పిల్లల్లో క్షయను గుర్తించడంపై అవగాహన మరియు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా ఆస్పత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రైవేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో క్షయ రహిత జిల్లాగా మార్చుదాం అన్నారు. క్షయ వ్యాధి ఒక అంటువ్యాధి దీని యొక్క ప్రివలెన్స్ రేట్ రోజురోజుకు అధికమవుతున్నది. కాబట్టి ప్రజలంతా క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో పరీక్షలు నిర్వహించుకోని తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు. పెద్దలకు వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే త్వరగా గుర్తిస్తాము కానీ చిన్నపిల్లలలో వ్యాధి లక్షణాలను గుర్తించడంలో కొంత ఆలస్యం జరగడం




వలన చాలామంది పిల్లలు క్షయ వ్యాధితో మరణిస్తున్నారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కొమురయ్య, క్షయ వ్యాధి నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆచార్య, జిల్లా విద్యాశాఖదికారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ అర్చన, డాక్టర్ విజయ్ కుమార్ , మెడికల్ ఆఫీసర్లు, సీడీపీవో లు, క్షయ నియంత్రణ సిబ్బంది, డిప్యూటీ డెమో, ఆర్ బి ఎస్ కే సిబ్బంది, ఆశా నోడల్ పర్సన్స్, టీబీ అలర్ట్ ఇండియా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం, స్టేట్ టెక్నికల్ మేనేజర్ హెప్సిభా, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ గుండె సురేందర్ , సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పలపాడు గ్రామంలో మంచి నీరు రావడంలేదని మహిళల నిరసన

**బయ్యారం, , జూన్ 19. ప్రజా జ్యోతిః**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని ఉప్పలపాడు గ్రామపంచాయతీ పరిధిలో గత వారం రోజుల నుండి మిషన్ భగీరథ మంచినీళ్లు రావడంలేదని స్థానికంగా గ్రామపంచాయతీ పరిధిలో సురక్షిత మంచినీరు పైప్ లైన్ ద్వారా నీళ్ళు రాకపోవడంతో మహిళలు పెద్ద ఎత్తున రోడ్డెక్కి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ మంచినీళ్లు రాకుంటే ఎవరిని అడగాలని ఎవరిని అడిగినా స్పందించడం లేదని పెద్ద ఎత్తున మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపైకీవచ్చికాంగ్రెస్ప్రభుత్వం పై అధికారులు,ప్రజాప్రతినిధుల పై మండిపడ్డారు. ఇప్పటికైనా మిషన్ భగీరథ మంచినీరు



ఇప్పించాలని వేడుకున్నారు.

## ఘనంగా ప్రదీప్ రావు జన్మదిన వేడుకలు

**వరంగల్ సిటీ, జూన్ 19 (ప్రజాజ్యోతి):**
బిజెపి రాష్ట్ర కార్యవర్గ నాయకులు, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదిన వేడుకలు గురువారం బిజెపి జిల్లా నాయకులు కర్నె రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కలు నాటారు. నగరంలో పలుచోట్ల ప్రజలకు పండ్లు పంపిణీ, చిన్న పిల్లలకు బుక్స్ పంపిణీ చేపట్టారు. అట్లాగే రవీందర్ స్వగ్రామం ఏనుగల్లులో సైతం ప్రదీప్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుడికాల శ్రీధర్, కర్నే వాసుదేవ్, తుర్రి లక్ష్మణ్, దేశి రాము,



గందె గోపి, బిక్షపతి, సాంబయ్య, సత్యనారాయణ, నరేందర్, రాజు, నిహారిక, సామ్రాజ్, సంజు భాస్కర్ మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

**ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి**



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 19:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం మైలారం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన దసరాపు భద్రయ్య కు ముత్యాల సంపత్ కు ఇటీవల బైక్ ఆక్సిడెంట్ కావడం జరిగింది దీనితో వారికి తలకు బాడీకి తీవ్రమైన దెబ్బలు తగలడంతో హైదరాబాదులోని హాస్పిటల్ తీసుకువెళ్లడం జరిగింది వారిది నిరుపేద కుటుంబం కావడంతో వారి కుటుంబం దాతల సహకారం కోరగా విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్నికి మనోధైర్యం కల్పించి వారి వైద్యానికి 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటారని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఇంచార్జ్ ఆకుల ప్రతాప్,మొర్రి గణేష్, మరియు తది ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 19:** భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గణపురం మండల%శీ% గాంధీనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు సభ్యులు పెంట చిరంజీవి కుమారుడు కి 1,48000/- విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు.లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు.వీరి వెంట భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్ తాళ్లపెల్లి భాస్కర్ రావు తదితరులు ఉన్నారు.



## స్కూల్ బస్సులపై ఆర్టీఓ కు పిర్యాదు చేసిన తీన్మార్ మల్లన్న టీం

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 19:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ లో ఉన్నటువంటి రోడ్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీస్ అధికారికి ప్రైవేటు స్కూలుకు సంబంధించి బస్సులు వ్యాన్లు పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్లడం జరుగుతుందని అలాగే బస్సు వ్యాన్ పార్కింగ్ ప్లేస్ లలో పెట్టకుండా రోడ్డుమీద పెడుతున్నారు ప్రజానీకానికి ఇబ్బందులు జరుగుతున్నాయి .బస్సు వ్యాన్ల కండిషన్ ఫిట్నెస్ టాక్స్ పొల్యూషన్ డ్రైవర్ లైసెన్సులు అధిక స్పీడు నియంత్రణ గురించి తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆర్టిఏ అధికారికి తెలిపారు స్కూల్ బస్సు లు తనిఖీలు చేయాలని పిల్లల జాగ్రత్త కోసం వినతి పత్రం ఇవ్వడం జరిగింది స్కూల్ బస్సు వ్యాన్ లలో సీటు పరిమితికి మించి పిల్లల్ని ఎక్కించరాదని విద్యార్థులకు దిగేటప్పుడు ఎక్కేటప్పుడు రోడ్డు దాటించడానికి ప్రతి బస్సులో ఒక వ్యక్తిని పెట్టి జాగ్రత్తగా పంపించాలని రవి పటేల్ కోరారు ఎవరైతే స్కూలు యాజమాన్యాలు ఆర్టిఏ నిబంధనలను ఉల్లంఘించిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రవి పటేల్ ఆర్టిఏ గారికి వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు.



# బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్మిషన్స్ ప్రారంభం

**-గర్ల్స్ కు పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో ఉచిత వసతి,భోజన సదుపాయాలు కలవు.**

**-కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు.వార్డెన్ రాజ్యలక్ష్మి.**

**బయ్యారం, జూన్ 19. ప్రజా జ్యోతి:**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ కోసం ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు,పోస్ట్ మెట్రిక్ హాస్టల్ వార్డెన్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం మండలంలో క్యాంపెనింగ్ నిర్వహించారు. ఈ క్యాంపెనింగ్ కొరకు అధ్యాపకుల బృందంకొత్తపేట, గంధంపల్లి,సీతంపేట గ్రామలలో ఈ మధ్య టెన్త్ క్లాస్ పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులకు,మా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరమని మోటివేషన్ చేశారు. ఈ కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న బాలికలకు ఉచిత వసతి, భోజన సదుపాయలు ప్రభుత్వం పిఎంఎచ్ బాలికల హాస్టల్ ఏర్పాటు చేసింది. కాబట్టి ప్రభుత్వం కళాశాలలో అడ్మిషన్ తీసుకొని ఆర్థికంగా మీ తల్లిదండ్రులకు ఆర్థిక భారం లేకుండా హాస్టల్ ఉచిత వసతి భోజన సదుపాయాలు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, వార్డెన్ రాజ్యలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సంతోష్,కరుణ, బాబూలాల్,రాజు, కుమారస్వామి,గిరి, స్నేహ,సదాశివుడు, సరిత,రాజేష్,భాస్కర్ రాజు పాల్గొన్నారు.



# నరేంద్ర మోడీ సుపరిపాలన దేశానికి శ్రీరామరక్ష.

**-ముఖ్యఅతిథిలుగా భద్రాద్రి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,**

**-రాష్ట్ర నాయకులు యాప సీతయ్య.**

**బయ్యారం, జూన్ 19. ప్రజా జ్యోతి:**

బీజేపీ బయ్యారం మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ అధ్యక్షతన మోడీ11 ఏళ్ళ పాలన సందర్భంగా సంకల్ప సభ నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథిలుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ అయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలనలో ప్రపంచంలోనే అతిపెద్ద 4వ ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, కరోనాకాలం నుండి ఉచిత రేషన్ బియ్యం దేశ ప్రజలకు ఇస్తుందని, ఇప్పుడు రానున్న వర్షాకాలం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఒకేసారి మూడు నెలల ఉచిత రేషన్ బియ్యం ఇస్తున్నారని, దేశంలో పేద ప్రజలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజనా పథకం కింద ఇళ్లు కట్టించి ఇస్తున్నారని, మన తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కూడా ఉందని తెలిపారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ యాప సీతయ్య మాట్లాడుతు రైతులకు ప్రధాన మంత్రి కిసాన్ పథకం ద్వారా సంవత్సరానికి ఆరు వేల రూపాయలు దేశం, దేశ భద్రతకు తోలి ప్రాధాన్యత ఇస్తూ సంచలనాత్మక నిర్ణయాలు తీసుకుని వాటిని అమలు చేయడం కేవలం మోడీ కే సాధ్యమని అన్నారు. ఆర్టికల్ 370 అలాగే 35ఎ రద్దు చేయడం ద్వారా భారత రాజ్యాంగ వ్యవస్థలో పూర్తిగా భాగమైన జమ్మూ కాశ్మీర్,ట్రిపుల్ తలాక్ రద్దు, పెద్ద నోట్ల రద్దు, మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా ద్వారా దేశంలో సరికొత్త ఇండస్ట్రీపాలసీ తీసుకువచ్చి స్వదేశీ పరిజ్ఞానం తో యుద్ధ విమానాలు, అణు ఉత్పత్తి, ఆయుధాల తయారీ తో దేశానికి శ్రీరామరక్ష గా పరిపాలన సాగిస్తున్నారని, కరోనా వాక్సిన్, అయోధ్య రామ మందిరం, బులెట్ ట్రైన్, వందే భారత్ రైళ్లు, పారిశ్రామిక రంగానికి ప్రోత్సాహకం అందిస్తుంది. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కాశ్మీర్ పాహల్గామ్ లో భారతీయ హిందువులను మతం అడిగి మరీ చంపిన చర్యను యావత్ భారత దేశం ముక్తకంఠంతో ఖండించిందని, నరేంద్ర మోడీ ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్ లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసి, వందల మంది ఉగ్రవాదులను మట్టుబెట్టారని కేవలం ఒక ఆపరేషన్ సింధూర్ కే భయపడి పాకిస్తాన్ మన దేశ సైనికులతో కాల్పుల విరమణకు సహకరించాలని ప్రాధేయపడిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విమల్ జైన్, సేతుపతి మురళి, మోకాళ్ళ విస్వేశ్వరరావు,శివకృష్ణ,తుమ్మల శ్రీనివాస్ రావు,నాద్దునూరి మంగమ్మ, వన్నం రామారావు,నంబూరి రామకృష్ణ, విరితోపాటు మండల కమిటీ సభ్యులు, బూత్ అధ్యక్షులు, శక్తి కమిటీ ఇంచార్జ్ లు, ఓబీసీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



# 42వ డివిజన్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**వరంగల్ సిటీ, జూన్ 19 (ప్రజాజ్యోతి):**

వరంగల్ తూర్పు నియోజకవర్గం 42వ డివిజన్ పరిధి రంగశాయిపేటలో స్థానిక కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక నెహ్రూ బొడ్రాయి సెంటర్ దగ్గర కేక్ కట్ చేసి అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, మహిళా సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు మంతెన సునీత, డివిజన్ ప్రెసిడెంట్ ఏలుగు సాంబేశం, బోలుగోడ్డు అనిల్ కుమార్, ఆవునూరి కుమార్, విలాసారం శ్రీనివాస్ చిన్న, పోశాల మల్లికార్జున్, సయ్యద్ బషీర్, పాలకుర్తి సుమన్, వనం వేణు, జింక రమేష్, మజ్జిగ తిరుమల్, మునుకుంట్ల చంద్రమౌళి, ప్రవీణ్, వలపదాసు కృష్ణ, శంకేష్ అనిల్, సోమ అనిల్, వద్దే శిరీష్, కర్ర కుమార్, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# నూతన పరిజ్ఞానంతో విద్యార్థులకు విద్యాబోధన


- బోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి
- చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి - బండారుపల్లి మోడల్ స్కూల్ లో కంప్యూటర్ ల్యాబ్ ఆవిష్కరణ
- పంచాయతీరాజ్,స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లాలో నూతన పరిజ్ఞానంతో విద్యాబోధన అందించడం జరుగుతుందని,విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు చదువుకుంటూనే చదువు తోపాటు సంస్కారం నేర్చుకోవాలని పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా,స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లి పిఎం శ్రీ మోడల్ స్కూల్ లో మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర,గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి పాఠశాలలో కొత్తగా కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..గత సంవత్సరం పలు కంపెనీల సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా విద్యాబోధన చేయడానికి అవకాశాలను మెరుగుపరచడం జరిగిందని అన్నారు.విద్యార్థులకు త్వరగతిన ఇంగ్లీష్ రావడానికి కంప్యూటర్లు ఎంతగానో దోహద పడుతున్నాయని,ప్రతి ఒక్కరికి ఎంత జ్ఞానం ఉన్నప్పటికీ ఇంగ్లీష్, కంప్యూటర్ పరిజ్ఞానం లేని పక్షంలో అంత వృధా అవుతుందని,రానున్న రోజులలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ లను ఏర్పాటుచేస్తామని అన్నారు.ములుగు లాంటి గిరిజన ప్రాంతంలోని విద్యార్థులు చదువులో బాగా రానిస్తూనే పాఠశాల స్థాయి నుండే సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకొని అభివృద్ధి చెందిన ఇతర ప్రాంతాల విద్యార్థులకు ధీటుగా ఉన్నత స్థానంలో స్థిరపడాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ.. మంత్రి సీతక్క చొరవతో ఇన్ఫోసిస్ సంస్థచే కంప్యూటర్లు అందిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు విద్యలో ఎంత ఎత్తుఎదిగిన ఒదిగిఉండాలని,పది మందికి సహాయం చేసేలా, మిమ్మల్నిచూసి మీ తల్లిదండ్రులు,ఇతరులు గౌరవించే విధంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించేవిధంగా సంబంధిత ఉపాధ్యాయులు కృషిచేయాలని అన్నారు. పాఠశాలకు చేరుకున్న మంత్రికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం 10 కంప్యూటర్లు కలిగి ఉన్న ల్యాబ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యారులకు పాఠ్యపుస్తకాలు,యూనిఫాం దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దేవకి,మండల విద్యాధికారి తిరుపతి,డిస్ట్రిక్ట్ సైన్స్ అధికారి జయదేవ్,కో ఆర్డినేటర్ అర్షం రాజు, సాంబయ్య,పాఠశాల అధ్యాపకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిబిఎస్ఈ పాఠశాలకు అనుమతి ఉన్నదా


Telangana Recognised School Management Association (TRSMA)
Parvathagiri (Mandal), Warangal (Dist)

Date: 18-06-2025

గౌరవనీయులైన మండల విద్యాశాఖ అధికారి - పర్వతగిరి గారికి వ్రాయునది.

అర్యా !

విషయం :- తమ పాఠశాలకు CBSE అనుమతి ఉన్నదని అసత్య ప్రచారం గూర్చి.

మా యొక్క మనవి ఏమనగా, మేము అనగా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ - పర్వతగిరి (మ) వరంగల్ జిల్లా అయిన మేము మీకు తెలియచేయునది ఏమనగా, Pallavi Model School అన్నారం(గ్రా), మం: పర్వతగిరి, జిల్లా: వరంగల్ వారు నూతనంగా ఈ సంవత్సరం అనగా 2025-26 లో ఏర్పాటు చేసి CBSE పాఠశాల అనీ, CBSE విద్యా బోధన చేస్తున్నామని అసత్య ప్రచారం చేస్తూ,తల్లిదండ్రులకు మోసపూరితమైన హామీలిస్తూ,ప్రచారాలు సాగిస్తున్నారు. అంతేకాకుండా ఇతర పాఠశాల విద్యార్థులను TC లు గానీ, study certificates గానీ తీసుకోకుండా అడ్మిషన్ లు తీసుకుంటున్నారు.

కావున ఇట్టి పాఠశాల యాజమాన్యం పైన, పైన పేర్కొన్న విషయాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోగలరని మనవి.

ఇట్లు
పర్వతగిరి మండల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్

Loyola High School Parvathagiri

Principal

Headmaster
WISDOM ENGLISH MEDIUM SCHOOL

**పర్వతగిరి, జూన్ 19 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో నూతనంగా 2025-26 అకాడమీ లో పల్లవి మోడల్ స్కూల్ ని ఏర్పాటు చేసి సిబిఎస్ఈ పాఠశాల అనీ, సిబిఎస్ఈ విద్యా బోధన చేస్తున్నామని అసత్య ప్రచారం చేస్తూ, తల్లిదండ్రులకు మోసపూరితమైన హామీలిస్తూ,ప్రచారాలు సాగిస్తున్నారు. అంతేకాకుండా ఇతర పాఠశాల విద్యార్థులను టిసి లు గానీ, స్టడీ సర్టిఫికెట్ గానీ తీసుకోకుండా అడ్మిషన్ లు తీసుకుంటున్నారు. కావున ఇట్టి పాఠశాల యాజమాన్యం పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వరంగల్ వారు పర్వతగిరి మండల విద్యశాఖ అధికారి గాయపు లింగారెడ్డి కి పిర్యాదు చేసిన విషయం ఆలస్యంగా వెలుగుచూసింది. **మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి వివరణ:**మండలంలోని సీబీఎస్ఈ పాఠశాల పరిమిషన్ లేకుండా సీబీఎస్ఈ సిలబస్ తో పాఠశాల నిర్వహించబడుతుందని ప్రచారం చేసిన, సీబీఎస్ఈ పర్మిషన్ లేకుండా పాఠశాలను నిర్వహిస్తున్నటువంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఆ పాఠశాలలో మూసివేసి ప్రస్తుతం ఉన్న పర్మిషన్లను రద్దు చేయబడతాయని ఎంఈఓ గాయపులింగారెడ్డి వివరించారు.



# కష్టపడి పనిచేసే వారికే పార్టీ పదవులు

- జిల్లా సంస్థగత ఎన్నికల పరిశీలికులు మాసంపల్లి లింగాజి

**మహాముత్తారం,జూన్ 19. ప్రజాజ్యోతి:**మండలంలో కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల నిర్మాణ సన్నాహక సమావేశాన్ని మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షుడు రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి జిల్లా సంస్థగత ఎన్నికల పరిశీలికులు మాసంపల్లి లింగాజి హాజరైనారు.ఈ సమావేశంలో లింగజి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికే పార్టీ పదవులు దక్కుతాయని అన్నారు.సంస్థ గతంగా పార్టీని బలోపేతం చేయడానికి గ్రామస్థాయి నుండి బ్లాక్ స్థాయి వరకు కమిటీ వేయాలని సూచించారు.మొదట గ్రామస్థాయి కమిటీలను ఎన్నిక చేసి మండల స్థాయిలో ఎన్నిక చేస్తామని తద్వారా మెజారిటీ కార్యకర్తల అభిప్రాయం మేరకు పార్టీకి సమయం కేటాయించి పని చేసే వారిని ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు సజావుగా కమిటీల నియామకం పూర్తి చేస్తామని తెలిపారు.క్షేత్రస్థాయిలో బలమైన నాయకులను కమిటీలో ఎన్నిక చేస్తే రానున్న ఎన్నికల సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి సులువుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అలంకారప్రాయంగా పదవులను వంటి పెట్టుకునే వారికి అవకాశాలు రావాలని, కష్టపడితేనే కార్యకర్తలు అభిమానం చూడగొని పదవులు దక్కించుకుంటారని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎలక్షన్ ప్రచార కమిటీ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి,పిసిసి నెంబర్ బెల్లంకొండ కిష్టయ్య మాజీ జడ్పీటిసి లింగమళ్ల శారద దుర్గయ్య, మహిళా మండల అధ్యక్షురాలు సుజాత, మాహదేవ్ పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కోట రాజబాబు,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, గంట దేవేందర్ రెడ్డి, కాళేశ్వర దేవస్థాన డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్, మంథని డివిజన్ యూత్ అధ్యక్షుడు చీమల సందీప్,మండల యూత్ అధ్యక్షుడు, జాటోత్ వంశిరాజ్, డిసిసి కార్యదర్శి తోటి భాస్కర్ రెడ్డి,మరియు గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



# దేశానికి నేత రాహుల్ గాంధీ

- మరిపెడలో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు
- కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ

**మరిపెడ,జూన్19(ప్రజాజ్యోతి):**దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు.గురువారం మరిపెడ మండల కేంద్రంలో పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలకు మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు రాహుల్ గాంధీ మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా అందరికీ చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకొని తెలంగాణలో కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని అన్నారు. రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని కోరుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెదబోయిన బలమల్లు,నాయకులు బోర గంగయ్య, సూరబోయిన ఉప్పలయ్య, గుండగాని వెంకన్న, అఫ్జర్ పాషా,బొడ్డు వెంకన్న, వీసారపు శ్రీపాల్ రెడ్డి,వాంకుడోతు రవి, మాలోతు బీకు నాయక్, సోమన్న, గండి రమేష్, యాకుబ్ పాష, సర్వర్, కారంపుడి ఉపేందర్,యాకుబ్ జానీ, బల్లెం రవి,గిరిపురం సైదులు,జాటోతు సురేష్,తొట్టి గౌతం,సందీప్,బానోతు నరేష్ నాయక్,మేఘనాథ్,కొంపెల్లి శ్రీనివాస్,రేఖ శ్రీనివాస్,బోడ రవి, అలువాల శ్రీనివాస్,సత్యనారాయణ, గుంటి రవి,తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి చేయూత



**మరిపెడ,జూన్19(ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామానికి చెందిన చిదుముల వీరన్న ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ యువనాయకుడు మద్దోజు మురళి కృష్ణ బాధిత కుటుంబానికి రూ. 2000లతో పాటుగ 50కేజీల బియ్యం అందించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందన్నారు.అదే విధంగా గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో పిల్లలకు మాజీ సర్పంచ్ మద్దోజు వెంకన్న ఆధ్వర్యంలో పలకలు అందించటం జరిగింది.బాల్యం నుంచే నాణ్యమైన విద్యను అందిస్తే పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు పెద్దపీఠ వేస్తోందని మద్దోజు వెంకన్న అన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఉల్లోజు జానయ్య,బంటు ఉప్పలయ్య,బొడ్డు పెద్ద వీరన్న,బొడ్డు వీరన్న,బేతమల్ల శ్రీను,బంటు లింగయ్య,బంటు యల్లయ్య,బంటు వీరభద్రం, అంగన్వాడీ టీచర్స్ ఎం లక్ష్మి,బి కాంతమ్మ,పి శ్రీలత,హెచ్ఎం విశ్వనాథం,లింగయ్య,రాజశేఖర్,బీమ్లు,ఆయాలురుక్కమ్మ,జ్యోతి,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి కార్మెల్ స్కూలు ముందు ఘోర రోడ్డు ప్రమాదం

**లారీ బైక్ డీ అక్కడికక్కడే మృతి చెందిన భాషబోయిన రవి.**



**ఎల్కతుర్తి జూన్ 19 (ప్రజా జ్యోతి):**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం లోని సూరారం గ్రామానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త భాష బోయిన రవి (బక్క రవి)(45) మృతి తండ్రి పేరు మల్లయ్య. అతనికి భార్య ఒక కుమారుడు ఉన్నారు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ ఎదుట రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో లారీ బైక్ మధ్య జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న (బక్క రవి) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై ఏ. ప్రవీణ్ కుమార్. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ ప్రమాదం గల కారణాలు తెలుసుకుంటున్నారు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు భాష బోయిన రవి (బక్క రవి) ఒకసారి సర్పంచ్ అభ్యర్థిగా,మరోసారి ఎంపీటీసీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి తక్కువ ఓట్లతో ఓడిపోయారు. గ్రామస్థుల మద్దతు పొందిన ప్రజాప్రతినిధిగా మంచి గుర్తింపు పొందారు. ఆయన అందరితో స్నేహ శీలుగా కలిసిమెలిసి ఉండేవారని కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం ఎన్నో కృషి చేశారని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఆయన మృతి పార్టీకి మరియు గ్రామానికి తీరని లోటు.కాంగ్రెస్ పార్టీ తరుపున పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు రవి మృతి చెందడం చాలా బాధాకరమని వారన్నారు.

## శిక్షణ పొందితే ఏదైనా సాధించడం సాధ్యమే

- కుటుంబానికి భారం కాకుండా తల్లిదండ్రులకు భరోసాగా ఉండాలి
- కంపెనీలు రాకతో ములుగు జిల్లా అభివృద్ధి
- పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క







**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
యువతీయువకులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు పొందాలని, యువత కుటుంబాలకు భారం కాకుండా తల్లిదండ్రులకు భరోసాగా ఉండాలని పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని టాస్క్ సెంటర్లో టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సులలో శిక్షణ పొందిన 100 మంది నిరుద్యోగులలో పలు కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికైన 51 మంది యువతకు నియామక పత్రాలను మంత్రి సీతక్క, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డి,జిల్లా కలెక్టర్ దివాకర, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..పలు కంపెనీల ద్వారా శిక్షణపొంది ప్రతిభ పెంపొందించుకుంటే సాధించనిది ఏమీలేదని అన్నారు.ఎక్కువ వేతనం రావడం లేదని నిరాశ చెందకుండా వచ్చిన ఉద్యోగ అవకాశాలను చేస్తూనే ఎక్కువ వేతనం వచ్చే ఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నం చేయాలని సూచించారు.ములుగు జిల్లాలో ఏర్పాటు చేస్తున్న పలు కంపెనీలను కాపాడుకుంటూనే ఇతర కంపెనీలు రావడానికి ప్రయత్నించాలని,కంపెనీలు రాకతో ములుగు నియోజక వర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. నిరుద్యోగ యువతీ యువకులకు ప్రతిభ పెంపొందించుకోవడానికి టాస్క్ సెంటర్ ఆధ్వర్యంలో 6 నెలల క్రితం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇప్పటికీ శిక్షణ పొందిన వంద మందిలో 51 మంది యువత ఉద్యోగ అవకాశాలు పొందారని అన్నారు.టాస్క్ సెంటర్ ఆవరణంలో శ్రీయ ఇన్ఫోసియస్ కంపెనీ ఏర్పాట్లు చేసి అందులో ముగ్గరికి ఉద్యోగ అవకాశం కల్పించడం జరిగింది.నేడు యువత నిరక్షరాస్యత నుండి అక్షరాస్యతకు ఎదిగి ఉద్యోగ అవకాశాలు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.40 కంపెనీలకు చెందిన యజమానులు ములుగు జిల్లాలో పర్యటించారని,10 గ్రామాలను దత్తత తీసుకొని గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్నారని తెలిపారు.ఈ రోజున 16 కంపెనీలు పాల్గొన్నారని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మంత్రి సీతక్క ఒక శక్తిలాగా పనిచేస్తూ ఇప్పటికే పలు కంపెనీలు రావడానికి కృషి చేయడంతో పాటు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించబోతున్నారని,కంపెనీలు ఎదగడానికి ఉద్యోగులు కృషి చేస్తే వేతనాలు పెరుగుతాయని అన్నారు. ఎదుగుదలకు హద్దులేదని, చిన్న ఉద్యోగమని చులకన చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ సిన్హా - టాస్క్ సిఇఒ,ప్రదీప్ రెడ్డి - టాస్క్ ప్లేస్మెంట్ డైరెక్టర్,సేవ్న్ రెడ్డి - టాస్క్ రీజినల్ సెంటర్స్ హెడ్, సుధీర్ - టాస్క్ క్లస్టర్ మేనేజర్,రవి - సిఇఒ,శ్రీయా ఇన్ఫోటెక్,వినోద్ - సిఎస్ఆర్ ఇంచార్జి,బాలా - కాగ్నిజెంట్ సిఎస్ఆర్ బృందం,డొమైన్: ఐటి,ఐటిఇఎస్,ఫార్మా, బ్యాంకింగ్,మార్కెటింగ్, అమ్మకాలు,వ్యవసాయం, ఫైనాన్స్,నాన్ బ్యాంకింగ్, కంపెనీలకు చెందిన యాజమాన్యాలు టాస్క్ రీజినల్ సెంటర్ లో శిక్షణ పొందిన 100 మంది యువత,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## గార్ల పెద్ద చెరువు శిఖం భూములకు శాశ్వతంగా ట్రెంచ్ ఏర్పాటు చేయాలి

**విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నాగేశ్వరరావు**



**గార్ల, జూన్ 19 (ప్రజా జ్యోతి):**
గార్ల: సీతంపేట సమీపంలో ఉన్న గార్ల పెద్ద చెరువులో శిఖం భూములు కబ్జాకు గురి కాకుండ శాశ్వతంగా ట్రెంచ్ ఏర్పాటు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరావు అన్నారు.మండల కేంద్రం లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేశ్వరావు మాట్లాడుతూ 766 సర్వే నెంబరు లో ఉన్న వందలాది ఎకరాల భూమిని కొందరు కబ్జా దారులు ఆక్రమించుకుని నిబంధనలకు విరుద్ధంగా బావులు తీసి,విద్యుత్ మోటార్ లు ఏర్పాటు చేసుకొని చెరువు నీటిని వాడుకోవడం వలన ఆయకట్టు రైతుల భూములకు సాగునీరు అందని దుస్థితి దాపురించిందని ఉన్నతాధికారుల కు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న నామ మాత్రపు సర్వే లు చేసి చేతులు దులుపుకుంటున్నారని అందోళన వ్యక్తం చేశారు. స్దానిక ఎంపి బలరాం నాయక్,ఎమ్మెల్యే కోరం కనకయ్య లు ప్రత్యేక చొరవ తీసుకుని శిఖం భూములను కబ్జా నుండి కాపాడి, ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, రైతు లు జి.వీరభద్రం, ఎ.శ్రీను ఉన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





**పరకాల, జూన్ 19, ప్రజా జ్యోతి**

దేశ ప్రజలకు రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని, కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అడ్డుకొని రక్షించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం అఖిలభారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం రోజున పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు బొచ్చు చందర్, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గోనాథ్, ఎండి రంజాన్ అలీ, పోరండ్ల సంతోష్, మేరుగు శ్రీశైలం, బండి సదానందం, చందుపట్ల రాఘవరెడ్డి, నల్లెల్ల అనిల్, మార్క రఘుపతి గౌడ్, దుబాసి వెంకటస్వామి, జాఫర్ రిజ్వి, మంద నాగరాజు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో వికసిత్ భారత్

## ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు





**పరకాల, జూన్ 19, ప్రజా జ్యోతి**

భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప్ సభ కార్యక్రమం పరకాల పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచంద్ర రావు, పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పెసరు విజయచందర్ రెడ్డి, డా. సిరంగి సంతోష్ కుమార్, గుజ్జ సత్యనారాయణ రావుచెట్లు నాటడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు మాట్లాడుతూ 11 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం సుపరిపాలన, పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరుగుతుందని పేర్కొన్నారు. సైనికుల రక్షణలో భారతదేశం సుభిక్షంగా ఉందని నరేంద్ర మోడీ కంటికి రెప్పల భారతదేశ ఐకమత్యాన్ని కాపాడుతూ ప్రతి ఒక రాష్ట్రానికి కావలసిన సంక్షేమ పథకాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థలలో బిజెపి జెండా ఎగిరే వేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధులై ఉండాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జయంత్ లాల్, చందుపట్ల రాజేందర్ రెడ్డి, కూతురు రాజు, రూరల్ మండల అధ్యక్షులు కాసాగాని రాజ్ కుమార్, నడికూడ మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, బిజెపి నాయకులు మార్త రాజభద్రయ్య ,బెజ్జంకి పూర్ణ చారి, ఎర్ర రామన్న, మేకల రాజా వీరు, కుక్కల విజయ్, సంఘ పురుషోత్తం, మార్త బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కాదు...ఇది కలల సాకారం

## ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే నాయిని





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 19, ప్రజా జ్యోతి**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. 60వ డివిజన్ వడ్డేపల్లి, 58వ డివిజన్ ఎస్సీ కాలనీ మరియు 57వ డివిజన్ సమ్మయ్యనగర్ కాలనీలో లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి, పనులను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు ఇళ్ల నిర్మాణాలు చేపట్టామని, రాష్ట్రంలో చాలా చోట్ల ఇందిర్మ కాలనీలు ఉంటాయని గుర్తు చేశారు. పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 3500 ఇళ్లకు గాను ప్రతి ఒక్క ఇల్లు నిజమైన అర్హులకు కేటాయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, కాలనీ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

## ఎంజెపి గురుకులాల సమస్యలు పరిష్కరించండి

### ఆర్సిఓకు వినతి పత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ

**పరకాల, జూన్ 19, ప్రజా జ్యోతి**



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎం జె పి గురుకులాల ఆర్ సి ఓకు గురువారం ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం కళ్యాణ్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో ఉన్నటువంటి బీసీ హాస్టల్స్, కాలేజీ సమస్యలు పరిష్కరించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అద్దె భవనంలో ఉన్న హాస్టల్‌కు సొంతభవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు మడికొండ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.**

**ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నాయిని, రాష్ట్ర మీడియా,కమ్యూనికేషన్ చైర్మన్‌శ్రా**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 19, ప్రజాజ్యోతి**

పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం రోజు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ శ్వేత ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దానం శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మీడియా, కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 19, ప్రజాజ్యోతి.**

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాలకు అయినవోలు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో రాహుల్ గాంధీ పేరుపై అర్చన కార్యక్రమంతో పాటు మండలం కేంద్రంలో పండ్ల పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ, కస్తూర్బా పాఠశాలలో సహ భక్తి భోజనం చేసిన కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ రాయపురం సాంబయ్య ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేష్ గౌడ్, టి పి సి సి ఎక్స్ కార్యదర్శి మారినేని వెంకటేశ్వరరావు, కాంటెస్టెడ్ జెడ్పిటిసి పోలేపల్లి బుచ్చిరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నకిరెకంటి మోహన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సొంతింటి కల భూమి పూజ

**ముఖ్య అతిథులుగా ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్.**

**ఎల్కతుర్తి జూన్ 19 (ప్రజా జ్యోతి):**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జన్నారపు శ్రావణి వెంకటేష్ లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన సందర్భంగా ముగ్గు పోయడం జరిగింది ముఖ్య అతిథులుగా ఎల్కతుర్తి ఎంపీడీవో స్పెషల్ ఆఫీసర్ ఎన్. విజయ్ కుమార్. ఎల్కతుర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి. వి. శ్రీనివాస్. ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోడిశాల రాజయ్య గౌడ్ శనిగరపు స్వరూప జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అంబాల స్వామి ఎల్కతుర్తి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, మాజీ అధ్యక్షులు పాక రమేష్. యూత్ కాంగ్రెస్ నాయకులు గోడిశాల అర్జున్ గౌడ్.జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్ మాట్లాడుతూ ఎల్కతుర్తి మండల కేంద్రంలో 32 ఇండ్లు మంజూరు అయినవి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులకు ఇండ్లు ముగ్గుపోసి సొంతింటి కల నెరవేర్చుకుంటున్న లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గం పక్షాన శుభాకాంక్షలు..గత పది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం బిజెపి మోడీ సర్కార్ తెలంగాణ రాష్ట్ర సర్కార్ టిఆర్ఎస్ కేసీఆర్ తోడుదొంగలు తెలంగాణ ప్రజా వ్యతిరేకులు ఎందుకంటే మోడీ టిఆర్ఎస్ సపోటారుగా ఢిల్లీలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించినారు. కెసిఆర్ నివాసానికి 100 కోట్లు కేటాయించుకుని ఇంద్ర భవనాన్ని తలపించేలా తన జల్సా కోసం వందల కోట్లు పెట్టుబడిపెట్టిన ఇంటిలో నివాసం ఉంటూ తెలంగాణ ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసి సొంత ఇంటి కల నెరవేరలేని



నిస్సహాయ స్థితిలో తెలంగాణ ప్రజలు ఉన్నారు కానీ నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలో సొంతింటి కల నెరవేరుతుంది వారు సంతోషంతో ప్రభుత్వాన్ని హర్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర రవాణ శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ రాష్ట్ర క్యాబినెట్ ప్రజలు ఆశీర్వదిస్తూ రాబోయే రోజుల్లో ఇల్లు లేని అర్హులైన ప్రతివారికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించుతారని ప్రజలు కంకణా బద్ధులై రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో టిఆర్ఎస్ బిజెపి లేకుండా గ్రామ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని సర్పంచి ఎంపిటిసి జెడ్పిటిసి కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని తెలిపినారు.

# ఎల్కతుర్తిలో ట్రిబుల్ ఐటీ విద్యా సంస్థ వస్తే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుంది

**నిరుపేద విద్యార్థులకు మంచి విద్య భవిష్యత్తు ఏర్పడుతుంది**

**మండల సిపిఐ నాయకులు**



**ఎల్కతుర్తి జూన్ 19 (ప్రజా జ్యోతి):**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో సిపిఐ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాసర ట్రిబుల్ ఐటీ కి అనుబంధంగా ఒకటి హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఒకటి మహబూబ్ నగర్ లో ఒకటి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో ట్రిబుల్ ఐటీ విద్యాసంస్థ ను బాసర ట్రిబుల్ ఐటీ కి అనుబంధంగా ఏర్పాటు చేయడం కోసం చేయవలసిన ప్రక్రియ అంతా కూడా చేసినది అందులో భాగంగా భూమి లభ్యత ప్రభుత్వ భూమి కూడా మండల కేంద్రానికి అందుబాటులో ఉంది ఇంకా సరిపడ భూమి కోసం చుట్టుపక్కల రైతులతో ప్రభుత్వం. ప్రభుత్వ అధికారులు చర్చలు చేసి ఆ భూమిని కూడా సేకరించడానికి అన్ని ప్రయత్నాలు చేశారు అక్కడ రైతులు కూడా విద్యాసంస్థలకు ఇవ్వడానికి సుముఖంగానే ఉన్నారు ఇక్కడ విద్యాసంస్థలు ఏర్పాటు చేయడానికి బాసర ట్రిబుల్ ఐటీ కి సంబంధించిన వైస్ ఛాన్సలర్ సిబ్బంది కూడా ఎల్కతుర్తి మండల కేంద్రానికి వచ్చి విద్యాసంస్థ ఏర్పాటు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినారు ఈ విద్యాసంస్థ మూలంగా ఎల్కతుర్తి మండలం రూప రేఖలు మారిపోనున్నాయి ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుంది మన ప్రాంతానికి విద్యాసంస్థ రావడానికి కృషిచేసిన హుస్నాబాద్ శాసనసభ్యులు బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఈ ప్రాంత ప్రజలు ఆనందంతో మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసి సంబరాలు చేసుకున్నారు ప్రభుత్వ యంత్రాంగం ఈ విద్యాసంస్థ ఏర్పాటుకు ప్రారంభంలో హడావుడి చేసింది కానీ కొంతకాలంగా విద్యాసంస్థ ఏర్పాటు ప్రక్రియలో నిబద్ధత నెలకొనడం పలు అనుమానాలకు దారితీస్తుంది స్థానిక మరియు మూడు జిల్లాల ప్రజలు అయోమయానికి గురవుతున్నారు కార్పొరేట్ కాలేజీల్లో లక్షల ఫీజులు చెల్లించి చదివే స్తోమత లేని పేద విద్యార్థులు ఈ విద్యా సంస్థ ఏర్పాటు ద్వారా కొంతమందికైనా చదువుకునే భాగ్యం కలుగుతుంది కావున మొదటి నుంచి ట్రిబుల్ ఐటీ విద్యాసంస్థ ఏర్పాటుకు కృషి చేసిన స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి తో సంప్రదింపులు జరిపి ఈ విద్యా సంవత్సరం నుండి అడ్మిషన్స్ తీసుకొని పేద విద్యార్థులకు చదువుకునే భాగ్యం కలిగించాలని ఫీజులు చెల్లించి చదువుకోలేని విద్యార్థులకు మంత్రి బాసటగా నిలబడి ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు అడ్మిషన్స్ ఇప్పించగలరని విజ్ఞప్తి చేస్తూ కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో విప్లవాభివందనాలతో శనిగరపు రాజ్ కుమార్ సిపిఐ మండల కార్యదర్శి ఎల్కతుర్తి మండల సమితి నాయకులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కౌన్సిల్ సభ్యులు ఊట్కూరు రాములు కర్రె లక్ష్మణ్ మరి శ్రీనివాస్ ఎల్కతుర్తి మండల సహాయ కార్యదర్శి మర్రి విజయ్ ఎల్కతుర్తి గ్రామ సిపిఐ కార్యదర్శి వేముల క్రిష్ణాకర్ దండ పెల్లి గ్రామ కార్యదర్శి పానుగంటి రాజిరెడ్డి మండల కార్యవర్గ సభ్యులు బొంత మల్లన్న భాషిక ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**- దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రం గాతెలంగాణ ను తీర్చిదిద్దుతాము పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.**

**- మండలంలోని గ్రామాలలో సుడిగాలి పర్యటన కావించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన భూమి పూజ**

**- ఘనంగా స్వాగతం పలికిన గ్రామాల ప్రజలు.**

**డప్పు చప్పుళ్ళు మేళ తాళాలు నృత్యాలతో ఘన స్వాగతం**





**రాయపర్తి, జూన్ 19, ప్రజాజ్యోతి:**రాయపర్తి మండలంలోని గ్రామాలలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గురువారం సుడిగాలి పర్యటన కావించిపలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమాలను గురువారం నిర్వహించారు.మండలంలో సి ఆర్ ఆర్ నిధులతో గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, అంగన్వాడీ కేంద్ర భవనాలు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమాలు కొండూరు, కొలను పెల్లి ,కేశవాపురం, గన్నారం, తిరుమలయపెల్లి8లక్షలు, కాట్రపల్లి 10 లక్షల,పోతిరెడ్డిపల్లి12 ,కిష్టపురం 5లక్షల, ఆర్ ఎన్ ఆర్ కాలనీ5లక్షలు, సన్నూరు గ్రామంలో 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన ఉకల్ గ్రామంలో 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులు , కొండాపురం గ్రామంలో 15 లక్షల రూపాయలు అంచనా వ్యయ%శీ%తో సిసి రోడ్ల నిర్మాణ పనులు జగన్నాథపల్లి గ్రామంలో 5 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం పనులు మైలారం గ్రామంలో 20 లక్షల అంచనా వ్యయంతో గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం , గట్టికల్లులో ఐదు లక్షల రూపాయలు సిసి రోడ్డు పనులు, పేరుకవేడు రాగన్న గూడెం, మహబూబ్నగర్ రాయపర్తి బందనపల్లిటెంకాయలను కొట్టి ప్రారంభించారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కిష్టపురం గ్రామంలో సి ఆర్ ఆర్ నిధుల నుండి 5 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ మరియు శంకుస్థాపన కార్యక్రమాన్ని పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి గురువారం భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ ప్రజలతో మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి అనేది ప్రజల జీవన నాణ్యతకు నేరుగా అనుసంధానమై ఉంది. మంచి రహదారులు ఉంటే ప్రజలకు రాకపోకలు సౌకర్యవంతంగా సాగుతాయి. ముఖ్యంగా వర్షాకాలంలో కష్టం లేకుండా ఉండేందుకు సీసీ రోడ్లు ఎంతో అవసరం. ఈ పనులు త్వరితగతిన నాణ్యతతో పూర్తవ్వాలని అధికారులను ఆదేశించాం. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పల్లెలన్నీ అభివృద్ధి చెందుతున్నాయి. ప్రతి గ్రామానికి మౌలిక వసతులు అందించడమే మా ప్రభుత్వం లక్ష్యం,అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్, టిపిసిసి మాజి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, ముద్దేరబోయిన వెంకన్న, కృష్ణమాచారి, కృష్ణారెడ్డి, మహేందర్ రెడ్డి , గోవర్ధన్ రెడ్డి, గ్రామనాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. రహదారి పనులకు శంకుస్థాపన కావడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేస్తూ అభివృద్ధికి ఆమె చేస్తున్న కృషిని ప్రజలు ప్రశంసించారు.

# మండల టాపర్స్‌కు నగదు పారితోషకం

## పారితోషకం ఇచ్చిన పరకాల ఎంపీడీఓ





పరకాల, జూన్ 19, ప్రజా జ్యోతి

గత సంవత్సరం పదవ తరగతిలో పరకాల మండలంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతిగా నగదు పారితోషకం అందచేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు. 2024–25 విద్యా సంవత్సరంలో పరకాల బాలికల పాఠశాల నుండి ఎం.వర్షిత 557 మార్కులు , జడ్.పి.హెచ్. ఎస్ నాగారం నుండి వి.విజ్ఞేష్ 530 మార్కులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి సిహెచ్ అజయ్ 455 మార్కులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరకాల నుండి జి రవితేజ 453 మార్కులు, జడ్.పి.హెచ్.ఎస్ వెల్లంపల్లి నుండి చిన్నారి 370 మార్కులు సాధించిన విద్యార్థులకు పరకాల యంపీడీఓ పెద్ది ఆంజనేయులు ఆయన తల్లి తండ్రి పెద్ది బాలమణి చంద్రమౌళి జ్ఞాపకార్థం ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల నగదు పారితోషకం అందచేసి టవల్ తో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి ఉపాధ్యాయునిగా పని చేస్తూ మరణించినందున ఈ ఉద్యోగం వచ్చింది అని తన తండ్రి ఆశయాలను నెరవేర్చే దిశగా, విద్యార్థులకు తన స్థాయికి తగిన విధంగా సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల విద్యాశాఖ అధికారి ఎస్ రమాదేవి, మండల నోడల్ అధికారి నామిని సాంబయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మధు, సిహెచ్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లకు ఓట్లకు మధ్య రైతుబంధు

**రేవంత్ రెడ్డిది రైతు భరోసా కాదు, ఎన్నికల భరోసా..**

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**





హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 19, ప్రజా జ్యోతి

ఓట్లకు ఓట్లకు మధ్య రైతు భరోసా వేస్తుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి వెకిలి మాటలను ఖండిస్తున్నాం అని పేర్కొన్నారు. గోదావరి కృష్ణా జలాల గురించి తెలియనివాడు తెలంగాణ నీటి వనరులను ఎలా కాపాడుతాడని ప్రశ్నించారు. నాట్లకు నాట్లకు మధ్య కేసీఆర్ రైతుబంధు ఇస్తే... రేవంత్ రెడ్డి మాత్రం ఓట్లకు ఓట్లకు మధ్య రైతుబంధు ఇస్తూ ఓట్ల రాజకీయం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి వేసే డబ్బులు రైతు భరోసా కాదు ఎన్నికల భరోసా అని ఎద్దేవ చేశారు. రైతులు చైతన్యవంతులు, తెలివిగలవారు, కాంగ్రెస్ ఎన్నికలప్పుడే రైతుబంధు వేస్తుందని అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ కు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలంగాణకు హక్కుగా రావాల్సిన నీటి వనరుల పై కనీసం అవగాహన లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు అన్యాయం జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ స్థానిక మంత్రులు సీతక్క, సురేఖలు, ఎమ్మెల్యేలు, కనీసం నోరు మెదపడం లేదని విమర్శించారు. కుట్రపూరితంగా కాళేశ్వరంలో నీటిని నిల్వ చేయకపోవడం వల్ల ఎస్ ఆర్ ఎస్ పీ లోని డీబీఎం 38 కాల్వ పూర్తిగా ఎండిపోయి రైతుల పొలాలు ఎండిపోయాయి. రేవంత్ రెడ్డి గురువు చంద్రబాబు నాయుడు నీటి దోపిడీకి గోదావరి బనకచర్ల కడుతుంటే రేవంత్ రెడ్డి ఎలా అడ్డుకుంటాడని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కి గోదావరి కృష్ణా జిల్లాలపై కనీస అవగాహన లేకుండా పరిపాలన సాగిస్తున్నందుకు తెలంగాణ ప్రజల హక్కులను కోల్పోయేలా చేస్తున్నందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్లు ఉడతల సారంగపాణి, జోరిక రమేష్, నాయకులు తాళ్లపెల్లి జనార్దన్ గౌడ్, నార్లగిరి రమేష్, పులి రజనీకాంత్, బండి రజనీ కుమార్, శోభన్ కుమార్, నయీముద్దీన్, సల్వాజి రవీందర్రావు, జానకి రాములు, అఫ్జల్, రామ్మూర్తి, (పెద్ది) మూటిక రాజు, రాజ్ కుమార్, శరత్ చంద్ర, వీరస్వామి, రాకేష్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు

# నాచుపల్లి లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

## పాల్గొన్న యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్

కొడిమ్యాల,జూన్ 19,(ప్రజాజ్యోతి):

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,లోక్ సభా పక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ హైస్కూల్లోని విద్యార్థులకు నోట్ బుక్స్,అరటి పండ్లు,పాఠశాలకు ఐదు సీలింగ్ ఫ్యాన్లు పంపిణీ చేయడం జరిగింది.యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు అంతడుపుల జలెందర్,చిర్ర నవీన్,చిర్ర చింటు,బొడ్డెల్లి భరత్,గుడి రమణారెడ్డి,విక్రమ్,నిఖిల్,గౌతమ్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## అర్చకుల సమస్యలపై సీం సలహాదారుకు వినతి



జగిత్యాల, జూన్19, ప్రజాజ్యోతి:

రాష్ట్రంలో ఆలయ అర్చకుల సమస్యలు పరిష్కరించాలని, వారి సంక్షేమం కోసం చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని తెలంగాణ వీరశైవ అర్చక సమాఖ్య అధ్యక్షులు గుంటి జగదీశ్వర్ గురువారం సచివాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు.వీరి వెంట రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ డా. రియాజ్, రాష్ట్ర ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, ఎస్. ఉమా మహేశ్వర్ లు ఆయన వెంట ఉన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలు స్వాధీనం

**- వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు**

**- కోరుట్ల సీఐ సురేష్ బాబు**

కోరుట్ల జూన్ 19 ప్రజాజ్యోతి ప్రతినిధి:జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు,



మెట్ పల్లి డీఎస్పీ రాములు, పర్యవేక్షణలో కోరుట్ల సిఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో గురువారం కోరుట్ల పట్టణంలో నెంబర్ ప్లేట్ లేని వాహనాల మీద ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఇందులో భాగంగా మొత్తం 40 నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను పరుచుకున్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్ ఎస్ఐలు శ్రీకాంత్, రామచంద్రం, శ్యామ్ రాజ్, నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయిల్ బాల్స్ తో దోమల నివారణ

**సానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి.**

జగిత్యాల, జూన్19, ప్రజాజ్యోతి:జగిత్యాల పట్టణం లో వర్షాకాలం దృష్ట్యా



మురికి గుంతల్లో, నీటి నిలువ ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్న దృష్ట్యా మున్సిపల్ పక్షాన దోమల నివారణకు చర్యలు చేపట్టామని జగిత్యాల మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ గంగిలి మహేశ్వర్ రెడ్డి చెప్పారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం మున్సిపల్ పరిధిలోని 4,8,10,13,30 వార్డుల్లో డ్రైనేజి లు శుభ్రం చేసి,చెత్త, చెదారం తొలగించడమే కాకుండా ఇళ్లల్లో నీటి నిలువలు ఉండకుండదని ప్రజలకు సూచించారు. నీటి నిలువ ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందకుండా మున్సిపల్ సిబ్బంది ఆయిల్ బాల్స్ వేసి మందు పిచికారి చేశారని మహేశ్వర్ రెడ్డి తెలిపారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, వెంకటరమణ, శ్రీకాంత్ , రాము, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.